# సోవియట్ దేశంలో బౌద్ధమతం, బౌద్ధులు



294.3
1976

నికొలాయ్ ఎర్మొష్కిన్



# సోవియట్ దేశంలో బౌద్ధమతం, బౌద్ధులు

వారి ఉచిత బహూకరణ
గ్రంథాలయము

సోవియట్ భూమి ప్రచురణలు
మద్రాసు - 1968

విజ్ఞాన కేంద్రం
గ్రంథాలయం
హైదరాబాదు-500 044

NIKOLAI YERMOSHKIN

# BUDDHISM AND BUDDHISTS IN THE USSR

9304
Cat.
1976

వెల 40 పైసలు

TELUGU

ప్రచురణ మద్రాస్‌లోని సోవియట్ కాన్సులేట్ జనరల్ సమాచారశాఖ,
44, త్యాగరాయ రోడ్, మద్రాస్ - 17

ముద్రణ స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 4.

# విషయసూచిక


| | | |
|---|---|---|
| రచయిత మాటలు | .. | 5 |
| సంక్షిప్త చరిత్ర | ... | 7 |
| సోవియట్ యూనియన్‌లో బౌద్ధమతం | .... | 11 |
| సోవియట్ బౌద్ధుల అంతర్జాతీయ సంబంధాలు | .... | 22 |
| రష్యా, సోవియట్ యూనియన్‌లో బౌద్ధమతం పట్ల ఆసక్తి | .. | 29 |
| సోవియట్ బుర్యాతియా కథ | ... | 44 |
| సమష్టి కుటుంబం | .... | 49 |

సుందరయ్య విజ్ఞాన కేంద్రం
గ్రంథాలయం
A c. నెం. 1976
హైదరాబాదు-500 044.

# రచయిత మాటలు

19[illegible]9 డిశెంబరు మాసంలో అతి శీతలంగావున్న ఒకనాడు, అప్పటికి విలేకరు లందరిలోకీ మరీకుర్రాడిగా వున్న నన్ను సంపాదకుడు తన కార్యాలయంలోనికి పిలవడం, సోవియట్ బౌద్ధమత విశ్వాసులకు అతిధులుగా సోవియట్ యూనియన్‌వచ్చిన నేపాల్‌దేశ బౌద్ధ ప్రతినిధి వర్గంతోపాటు బుర్యాతియా వెళ్ళే అవకాశాన్ని నాకు కల్పించడమూ నేను తిరిగి స్ఫురణకు తెచ్చుకుంటున్నాను తీవ్రమైన మంచు గాడ్పులకు నెలవైన సైబీరియాలో శీతాకాలపు విహారయాత్ర చేయాలన్న భావం నాలో ఉత్సాహాన్ని నింపిందేమో నేనుచెప్పలేను ఏమైనప్పటికీక్రమశిక్షణా,కుతూహలం వీటిది పైచెయ్యి అయింది రష్యన్ రైతులు ధరించే నిడుపాటి మేకచర్మపు ఓవర్‌కోటు "తులుప్" ను నా మిత్రుడు ఒకరివద్ద అరువు తీసుకొన్నాను సెంట్రల్ రేడియో స్టుడియోనుండి ఒక "రిపోర్టర్" టేప్‌రికార్డర్ సంపాదించాను మరికొన్ని గంటలతర్వాత నేను సోవియట్ బుర్యాతియా రాజధానినగరం ఉలాన్‌ఉదీలో కనిపించాను .

ఈ విధంగా బౌద్ధమతాన్నీ, బౌద్ధులనూ నేను తొలిసారి కలుసుకొన్నాను అప్పటినుండి ఇప్పటికి ఆరు

సంవత్సరాలు గడిచాయి నాకు అత్యంత ఆసక్తిదాయక మైన ఈ విషయాన్నుండి దూరమయ్యే కాంక్ష నాకు యిప్పటికీ లేదు సోవియట్ బౌద్ధులతోనూ, విదేశాల నుంచి వచ్చినవారి అతిధులతో, బుర్యాతియా, భారత దేశం, చైనా సందర్శించినవారితో నేను జరిపిన ఇంటర్వ్యూలు, సోవియట్, నేపాల్, బర్మా, సింహళ బౌద్ధనాయకులతో నేను జరిపిన సంభాషణల గురించి డజన్ల కొద్దీ రిపోర్టులు వ్రాశాను సోవియట్ ప్రాచ్య భాషావేత్తలనుండీ, బౌద్ధమతంలో నిష్ణాతులనుండి (ప్రత్యేకించి ప్రొఫెసర్ యూరీరోరిక నుండి) అనేక ఆసక్తిదాయకమైన విషయాలు నేర్చుకున్నాను నొవోస్తీ ప్రెస్ఏజన్సీ ప్రచురణాలయం కోరికననుసరించి చివరకు ఈ కరపత్రం రాయడానికి కూర్చున్నాను

పాఠకుడికి నేనుయేమి యివ్వగలను? సోవియట్ యూనియన్ భూ భాగంలోకి బౌద్ధమతం ఎలా వ్యాపించిందో, సోవియట్ బౌద్ధుల మతజీవనం, మతాతీతలౌకిక జీవనంగురించీ, బౌద్ధమత సంస్కృతీ, తత్వశాస్త్రాలను అధ్యయనం చేయడానికి తమ జీవితాలను అంకితంచేసిన రష్యా, సోవియట్ శాస్త్ర వేత్తల గురించీ, సోవియట్ యూనియన్‌లోని బౌద్ధులకూ, ఆసియా దేశాలలోని వారి సాటి మత విశ్వాసులకూ మధ్య నెలకొనిఉన్న మైత్రీ సంబంధాల గురించీ వాస్తవికమైన వివరాలుమాత్రమే యివ్వగలను

శ్రీ సుందరయ్య విజ్ఞాన కేంద్రం
పార్వతి నాధ
బహూకరణ
శ్రీ కొండేపూడి గ్రంథాలయం

# సంక్షిప్త చరిత్ర:

బౌద్ధం ఒక మతంగా, ఒక తాత్విక వ్యవస్థ, ప్రస్తుతం సోవియట్ యూనియన్ అధీనంలోగల ప్రాంతంలో క్రీస్తుశకం ప్రథమ శతాబ్దిలో వ్యాపించ నారంభించింది అది "గ్రేట్ సిల్క్ రోడ్డు" 1 ద్వారా పరువెత్తి మధ్య ఆసియా అంతటా పరివ్యాప్త మౌతున్న కాలమది

బౌద్ధం తొలుత ప్రాచీన ఖోరెజమ్‌లోకి చొచ్చుకువచ్చింది క్రమానుగతంగా కాస్పియన్, అరల్, పసిఫిక్ మహా సముద్రాల మధ్యగల విశాల ప్రాంతాలలో అనేక బౌద్ధ సంస్కృతీ కేంద్రాలు పెంపొందాయి ఆ కాలంలో ఆసియాలోని ప్రపంచ సంస్కృతీ కేంద్రాలలో ఇవి అర్థవంతమైన పరిగణను పొందాయి

మధ్యయుగాల ప్రారంభంలో మధ్య ఆసియాలోని దాదాపు పెద్ద నగరా లన్నింటా బౌద్ధారామాలు నిర్మించబడినాయి. క్రీస్తుశకం 7 వ శతాబ్ది మధ్య భాగంలో సమర్ఖండ్‌లో బౌద్ధాలయాల పునరుద్ధరణ గురించి ఒక పురాతన వ్రాత ప్రతి అభివర్ణించింది. కూచా, ఖోతాన్‌లోని బౌద్ధ సంస్కృతీ కేంద్రాలు అత్యంత ప్రసిద్ధి నొందినవి. భారతదేశంలో లభించని అపూర్వమైన భారతీయ వ్రాతప్రతుల పరిశోధనకై శాస్త్రవేత్తలు ఖోతాన్‌కు వచ్చేవారు

ఇటీవలి కాలం వరకూ మధ్య ఆసియాలో బౌద్ధమతం గురించిన సమాచారం ప్రాచీన యాత్రికులు సంక్షిప్తంగా రచించిన పర్యటనానుభవాలు, బండలపై మల చిన బౌద్ధజాతక కథలు మాత్రమే

---

1. చైనానుండి మధ్య ఆసియాకు వెళ్ళే ఎడారి మార్గానికి పెట్టిన పేరు

సోవియట్‌లో ఒక క్రమాన్ననుసరించి జరిగిన భూగర్భ పరిశోధన ఫలితంగా బౌద్ధ సంస్కృతికి సంబంధించిన అసంఖ్యాకమైన ప్రాచీన అవశేషాలు ప్రాచీన దేవాలయాలు, పాఠశాలలు శిల్పఖండాలు, కుడ్యచిత్రాల అవశేషాలు బయల్పడి నాయి గాంధారీ శిల్పరీతిలో చెక్కిన బుద్ధుని రాతి విగ్రహ అవశేషాలు టెర్మెజ్ పట్టణ సమీపంలో లభించాయి

కొన్ని సంవత్సరాల పిమ్మట అదే స్థలంలో కంచు సింహాలతో కూడిన బౌద్ధ దేవాలయ శిధిలాలు కనుగొనబడినాయి

ఉత్తర కిర్గీజియాలో చూ నదీ ప్రాంతంలోని పచ్చని లోయ ప్రత్యేకించి ప్రాచీన బౌద్ధ సంస్కృతీ అవశేషాలు అపారంగా లభించే నిలయమైంది ప్రాచీన మైన ఝూల్ నగర సమీపంలో ఒక బౌద్ధా రామాన్ని శాస్త్రవేత్తలు కనుగొన్నారు బౌద్ధభిక్షువులు నివశించిన అసంఖ్యాకమైన విహారాలతో ఈ ఆరామం కూడివుంది బౌద్ధుల ప్రార్ధనా స్థలమైన చైత్యం, బౌద్ధ జాతక కధలకు సంబంధించిన చిత్రాల అవశేషాలు కనుగొనబడినాయి

మధ్య ఆసియాలో బౌద్ధమతవ్యాప్తి కేవలం ప్రజల ఆధ్యాత్మిక జీవితాన్ని మాత్రమే ప్రభుద్ధం చేయలేదు ప్రజల కళాసంస్కృతిపై సైతం విస్తృతంగా ప్రతిఫలించింది ప్రజలలో అనేకులు బౌద్ధమతావలంబులైనారు బౌద్ధమత బోధ కులతోపాటు, వాస్తుశాస్త్ర నిర్మాణ నిపుణులుకూడా వచ్చారు వారు ఆలయాలనూ, ఆశ్రమాలను నిర్మించారు నైపుణ్యంగల శిల్పులు, ప్రాచీన భారతీయ నమూనా లను అనుసరించి బౌద్ధవిగ్రహాలను రూపొందించారు చిత్రకారులు, బౌద్ధ ప్రపంచ మంతటా సుప్రసిద్ధమైన గుహాలయాల కుడ్యాలపై చిత్రాలను రచించారు

తుర్కిమేనియాలో బైరామ్అలీకి ఉత్తరంగా ప్రాచీనశిధిలాల పరిశోధన జరుపుతూ పురాతత్వ పరిశోధకులు ఒకప్రాచీన బౌద్ధారామాన్ని, ఒకనగతో కూడిన మృణ్మయ పాత్రనూ కనుగొన్నారు ఈ పాత్రలో బుద్ధుని శిలావిగ్రహావశేషాలు, క్రీస్తుశకం 5 వ శతాబ్ధిలో పర్షియాను పరిపాలించిన సాసానిడ్ల యుగాన్ని ప్రతిబింభించే పర్షియన్ నాణాలు కట్టకట్టి అణిగిపోయివున్న తాళ పత్రాలు వున్నాయి లెనిన్‌గ్రాడ్‌లోని పురావస్తు భాండాగారంలో ఆసియా ప్రజలకు సంబంధించిన విభాగంలో ఈ తాళపత్రాలు పదిలపరచబడి వున్నాయి, ఇవి 15 వందల సంవత్సరాలకు

పూర్వంనాటివి. ఇవి అత్యంతవిలువైనవి ఈ తాళపత్రాలు క్రీ॥ శ॥ 5 వ శతాబ్దికి చెందిన ప్రాచీనమైన బౌద్ధ వ్రాతప్రతులు అత్యంత నైపుణ్యంగల లేఖకుడు ఈ తాళపత్రాలపై బ్రాహ్మిలిపిలో రచించాడు బౌద్ధసూక్తాలు, బౌద్ధభిక్షువులకు సంబంధించిన నిబంధనలు వీటిపై రచించబడి వున్నాయి

ఇంతవరకూ సోవియట్ పురాతత్వ శాస్త్రవేత్తలు మధ్యఆసియాలో భారతీయ బౌద్ధ సంస్కృతికి సంబంధించిన 20 కి పైగా ప్రాచీన పత్రాలను కనుగొన్నారు ఇవన్నీ ఖరోస్తీ, బ్రాహ్మిలిపిలో రచించబడివున్నాయి మధ్యఆసియాలో ఇటీవలి సంవత్సరాలలో అనేక బౌద్ధ కేంద్రాలు కనుగొనబడినాయి– సెమిరేచ్యే (అక్-బెషీ క్రాస్నొరెకెన్క్స్ప్రాంతం)లో, ఫెర్గానా (కూవా) లోయలో, దక్షిణ తజిక్స్థాన్ (అడ్జీనాతెపె)లో ఇంకా కొన్ని ఇతర ప్రాంతాలలో ఇవి బయల్పడినాయి మన శకారంభంలో సోవియట్ మధ్యఆసియాలో బౌద్ధమతం విస్తృతంగా వ్యాపించిందనడం సుస్పష్టం

ఇస్లాంమతంయొక్క ఒత్తిడిమూలంగా 7–9 శతాబ్దాల మధ్యకాలంలో బౌద్ధ మతం మధ్యఆసియాలో క్రమానుగతంగా అంతరించిపోయింది మధ్యఆసియా పశ్చిమప్రాంతాల్లోనూ, తారిమ్ మైదానప్రాంతంలోనూ 10 వ, 14 వ శతాబ్దాలలో ఇస్లాం మతం వ్యాపించింది

మధ్యఆసియా పశ్చిమ ప్రాంతంలో దిగువ ఓల్గా మైదాన ప్రాంతంలో మంగోలియన్ల దండయాత్ర పిమ్మట 13, 14 వ శతాబ్దాలలో బౌద్ధమతం రెండవ పర్యాయం వ్యాప్తిలోనికి వచ్చింది, మంగోలియా చక్రవర్తులలో అనేకులు బౌద్ధులు

17 వ 18 వ శతాబ్దాల్లో పశ్చిమ మంగోలియా ప్రజానీకమైన ఓయిరేట్లతో కలసి బౌద్ధమతం మూడవసారి వ్యాప్తిలోనికి వచ్చింది, 1620 లో హోషత్ రాజు బైబాగస్ బాటూర్ టిబెట్ బౌద్ధాన్ని అనుసరించాడు

1628–30 కాలంలో పశ్చిమ మంగోలియన్లు, ఓల్గాతీరాలకు వచ్చారు వారు తమతోపాటు బౌద్ధ మతాన్ని ఆ ప్రాంతాలకు తీసుకొని వచ్చారు అయినప్పటికీ వోల్గా పచ్చికబయళ్ళలో బౌద్ధ సన్యాసులకు సంబంధించిన పెద్ద కేంద్రమేదీలేదు ఆనాడు నెలకొన్న కాల్మిక్ ఆరామాలు కేవలం సంచార తరహాకు సంబంధించినవి

తురేనియన్ సంచార జాతులు నల్ల సముద్ర తీరానికి బౌద్ధమత బోధనలను కొని వచ్చారు.

దాదాపు అదే సమయంలో తూర్పు సైబీరియాలోనూ, బైకాల్ ప్రాంతం లోనూ బౌద్ధం గోచరించింది. టిబెట్టుకు చెందిన 150 మంది బౌద్ధ సన్యాసులు బుర్యాత్ జిల్లాకు రావడంతో 1712 లో బుర్యాత్ సంచార తెగల్లో బౌద్ధమతం వ్యాపించింది. సాధువులనబడే భారతీయ యాత్రికులు 18 వ శతాబ్దంలో బుర్యాత్ స్టెప్పీలలో పర్యటించారనే వాదనకూడా వుంది. మంగోలియాలో సైతం ఇలాంటి యాత్రలు జరిగాయి. ఉలాన్‌బటార్‌లో, గంధన్ మఠంలో ఇప్పటికీవారు భిక్షుక సిబ్బందిని వుంచారు. సుదూరానగల భారత దేశంనుండి వచ్చిన ఒక యాత్రికుని భిక్షుక పాత్రను సైతం అక్కడ పదిల పరచారు.

బుర్యాతియాలోని ప్రథమ బౌద్ధారామం "సాంగన్ దాజన్" సెలెంగిన్ జిల్లాలో 1741 లో నిర్మించబడింది

ఒక యూరపియన్ రాజధానిలో ప్రథమ బౌద్ధాలయం 1914 లో సెంట్ పీటర్స్‌బర్గ్‌లో నిర్మించబడిందని తెలుసుకోవడం ఆసక్తి దాయకం.

ప్రస్తుతం సోవియట్ యూనియన్ అధీనంలోగల ప్రాంతంలో బౌద్ధమతం ఎలా వ్యాపించిందో తెలిపే సంక్షిప్త చరిత్ర ఇది ప్రస్తుతం బౌద్ధం ఒక మత బోధనగా కేవలం సైబీరియాలో మాత్రమే ఉంది. సోవియట్‌లోని బౌద్ధుల మత జీవనం గురించి తర్వాతి అధ్యాయంలో తెలుసుకుందాం.

# సోవియట్ యూనియన్‌లో బౌద్ధమతం

కమ్యూనిస్టుల ఆధిపత్యంక్రిందగల సోవియట్ దేశంలో మత స్వాతంత్ర్యం లేదనే తప్పుడు అభిప్రాయం నెలకొనివుంది ఇది పూర్తిగా తప్పు సోవియట్ ప్రజలలో ఎక్కువభాగం నాస్తికాభిప్రాయాలుగలవారే అయితే అదేసమయంలో సోవియట్‌లోని ప్రతి పౌరుడూ తను ఎన్నుకొన్న ఏ విశ్వాసాన్నైనా కలిగివుండ వచ్చు సోవియట్‌లో అనేక మత విశ్వాసాలు ఆచరణలోవున్నాయి అనేక జాతులుగల ఒకదేశంలో ఇది అత్యంత సహజమె

విశ్వాసుల్లో అత్యధిక సంఖ్యాకులు రష్యన్ ఆర్థడాక్స్ చర్చికి చెందినవారు దీనికి అత్యధిక సంఖ్యలో ప్రార్థనా స్థలాలు ఉన్నాయి ఈ విషయంలో ఇస్లాం మతం ద్వితీయ స్థానం ఆక్రమిస్తుంది కాథలిక్కులు, బౌద్ధులు, లూథరన్లు ఇదితరుల సంస్థ సైతం ఉన్నాయి

సోవియట్ యూనియన్‌లో విశ్వాసుల సంఖ్యతో నిమిత్తంలేకుండానే సకల చర్చీలూ, మతాలూ, మతసంస్థలూ సమావేశమందిరాలూ తమమధ్యనూ ప్రభుత్వ దృష్టిలోనూకూడా సమాన హక్కులు అనుభవిస్తాయి సోవియట్ ప్రభుత్వం 1918 ప్రాంతంలోనే సోవియట్ పౌరుల జాతి మత ప్రత్యేకతలను దృష్టిలోకి తీసుకొని ఆర్థడాక్స్ చర్చి ఆధిపత్యాన్ని తొలగించింది సోవియట్ రాజ్యాంగం సకల పౌరుల భావ స్వాతంత్ర్యానికి మత కర్మలనాచరించే స్వాతంత్ర్యానికి హామీ యిచ్చింది మత విశ్వాసాల కొరకు శిక్షించడాన్ని సోవియట్ చట్టం నిషేధిస్తుంది అలానే విశ్వాసుల భావాలకు ఎలాంటి విఘాతం కల్పించడాన్ని సైతంనిషేధిస్తుంది మత సంస్థలు ప్రస్తుతం అమలులోవున్న న్యాయచట్టాలను గౌరవించాలి, వాటికి

విఘాతం కల్పించే ఎలాంటి చర్యలూ జరపరాదని మాత్రమే సోవియట్ ప్రభుత్వం కోరుతూంది.

సర్వసత్తాక ప్రతిపత్తి గలిగిన బుర్యాత్ సోషలిస్టు రిపబ్లిక్ జనాభాలో కొంత భాగంలో బౌద్ధమతం వ్యాప్తిలోవుంది. చీటా ప్రాంతంలోని అగ్నిక్ జాతీయ జిల్లాలోనూ ఇర్కుట్స్క్ ప్రాంతంలోని బుర్యాత్ జాతీయ జిల్లాలోనూ, తూర్పు సైబీరియాలో నివసిస్తూవున్న బుర్యాత్‌లలోనూ బౌద్ధమతం వ్యాప్తిలోవుంది. తూవా, కాల్మిక్ అటానమస్ రిపబ్లిక్‌లలో సైతం బౌద్ధం విస్తృతంగా వ్యాపించింది. సోవియట్ బౌద్ధులు నిర్మించిన ఆలయాలు మంగోలియా, టిబెట్టు తరహాలో వున్నాయి. సోవియట్ యూనియన్‌లో బౌద్ధాలయాలు చాలా హెచ్చుగా లేవు. ఉదాహరణకు బర్మా కంటే తక్కువగా వున్నాయి. దీనికి చారిత్రిక కారణాలున్నాయి. దీనికి మొదటి కారణం, బుర్యాతియా ప్రాంతంలో బౌద్ధం రెండున్నర శతాబ్దాల క్రిందట మాత్రమే వ్యాపించ నారంభించింది. అంటే ఇతర బౌద్ధదేశాల కంటే చాలా తర్వాత వ్యాపించింది. భారతదేశం, బర్మా, నేపాల్, కాంబోడియా, థాయ్‌లాండ్, సింహళంలో కనుగొనబడిన అద్భుతమైన చారిత్రక అవశేషాలు 2500 సంవరాల కాలానికి పూర్వం నిర్మించబడి నట్టివి. బౌద్ధ మత వ్యాప్తి విశ్వాసుల జీవన సరళిపై ఎక్కువగా ఆధారపడి వుండడం రెండవ కారణం. సోవియట్ బౌద్ధులలో హెచ్చుభాగం పూర్వపు సంచార జాతులవారే. సోవియట్ ప్రభుత్వ అధికార కాలంలో మాత్రమే వారి స్థిరనివాసానికి పరిస్థితులు కలిగించబడినాయి. ఇక చివరి కారణం, ఇతర దేశాలలో కంటే సోవియట్ యూనియన్‌లో గణనీయమైన స్వల్ప సంఖ్యలో మాత్రమే బౌద్ధులు వున్నారు. సహజంగా ఇదంతా బౌద్ధ స్థావాల నిర్మాణాన్ని ప్రభావితం చేసింది.

అయినప్పటికీ సోవియట్‌లో బౌద్ధాలయాలు, బౌద్ధారామాలూ వున్నాయి. ఇవి రెండు వందల సంవత్సరాల పూర్వపువి.

సైబీరియాలోని పర్వత ప్రాంతమైన బుర్యాతియాను నేను ఇటీవల సందర్శించాను. ప్రపంచలోకెల్లా లోతైన సరస్సు బైకాల్ తీరంలో బుర్యాతియావుంది. సైద్‌న్యాఇవోల్గా సెటిల్మెంట్‌లో గల బౌద్ధారామాన్ని సందర్శించాలని ఒకనాడు నేను నిశ్చయించుకున్నాను. దీనిని సందర్శించడానికి సోవియట్ బౌద్ధుల అధిపతి ఝాంబాల్ దోర్జీ గొంబోయేవ్ నన్ను ఆహ్వానించారు. సారనాథ్‌లో జరిగిన

ప్రపంచ బౌద్ధ మహాసభల అనంతరం మాస్కోలో ఆయన నా కిచ్చిన ఒక ఇంటర్వ్యూ సందర్భంలో ఈ ఆహ్వానం అందజేశారు ఇవోల్గా బౌద్ధారామం—లేదా బౌద్ధాలయాలను ఇక్కడ పిలిచే విధంగా 'దాజాన్,'—రిపబ్లిక్ రాజధానీ నగరమైన ఉలాన్ — ఉదికి 41 కిలో మీటర్ల దూరంలో, హిమాచ్ఛాదితమైన హరిత పర్వతాల నేపథ్యంతో అలరారుతూన్న అందమైన ఒంటరి లోయలో వుంది

పసుపుపచ్చని అంగరఖా ధరించిన ఒక బౌద్ధభిక్షువు ఆ ఆరామం ముంగిట మమ్ములను కలుసుకొన్నాడు బహుశా ఆయన దూరంనుండే మా కారునుచూసి వుంటాడు. మేము ఎవరమో, లేదా మాకు ఏంకావాలో ఇలాంటివేవీ అడగకుండానే ఆయన ఆదరంతో ద్వారాలు తెరిచాడు అయినప్పటికీ నేను ఇక్కడికి ఎందుకు వచ్చానో ఆయనకు వివరించాలని భావించాను నా రాకనుగురించి గొంబోయేవ్‌కు తెలియజేయవలసినదిగా ఆయనను కోరాను ప్రతి నూతనాగంతకుడికీ ఇక్కడ స్వాగతమే లభిస్తుందని ఆయన సమాధానం చెబుతూ, నా రాకనుగురించి బాందిదో-ఖాంబోలామా (సోవియట్ యూనియన్‌లో బౌద్ధులకు ఉపపీఠాధిపతి) కు తెలియజేస్తానని హామీ యిచ్చాడు

ఆ మఠంలో 30 నుండి 35 దాకా భవనా (విహారాలు) లున్నాయి వాటి మధ్యలో చిత్రాలతో ప్రకాశవంతంగా అలంకరించబడిన ఆలయాలున్నాయి దాజాన్‌లో అనేకస్థూపాలున్నాయి అవి ఉత్తర దక్షిణాసియాలోనూ, ఆగ్నేయాసియాలోనూ బౌద్ధులు నిర్మించిన స్థూపాలను పోలివున్నాయి

అది ప్రాతఃకాలం అయినప్పటికీ అనేకమంది ప్రజానీకం దాజాన్‌లో వున్నారు సూర్యమాన పద్ధతి కాలెండరు ప్రకారం సోవియట్ బౌద్ధులు జరిపే సంవత్సరాది వేడుకల్లో పాల్గొనే నిమిత్తం బౌద్ధమత విశ్వాసుల్లో అత్యధిక భాగం చాలా రోజులక్రితమే అక్కడికి వచ్చినట్లు వారు మాకు చెప్పారు ఈ వేడుకలు మామూలుగా అనేక రోజులపాటు కొనసాగుతాయి ఈ మత సభలలో బౌద్ధ సూత్రాలను పఠిస్తారు బుద్ధునిగౌరవార్థం పాటలుపాడతారు ప్రార్థనలు సలుపుతారు బౌద్ధ సూక్తాలు బోధించబడతాయి ఈ అనుష్ఠానాలు మామూలుగా ఉదయం ప్రారంభమై రాత్రి ప్రొద్దుపోయిన పిమ్మట ముగుస్తాయి మధ్య మధ్యఅనేక స్వల్ప విరామాలుంటాయి.

కొంతకాలంపాటు'దాజాన్'లోఉండగోరేవారు పెద్దరెండంతస్తుల హోటల్‌లో

ఉండవచ్చు హోటల్‌లో వసతి లభించని పక్షంలో బౌద్ధ విశ్వాసులు లామాల గృహాలలో నివసించవచ్చు ఈ బౌద్ధారామంలో నివసించే 30 మంది బౌద్ధభిక్షువులు వేర్వేరు ఇండ్లలో నివసిస్తారు ఈ గృహాలు సోవియట్ యూనియన్ బౌద్ధుల కేంద్ర తత్వజ్ఞాన సమాజానికి చెందినవి

ఒక పెద భవనం గ్రంధాలయానికి కివ్వబడింది. బుర్యాత్ బౌద్ధ పండితులు దీనిని విస్తృతంగా ఉపయోగించుకుంటారు ఆ గ్రంధాలయంలో ఎంత ఎక్కువ సంఖ్యలో పవిత్ర గ్రంథాలున్నాయంటే, ఆ గ్రంధాలయం సైతం ప్రార్ధనాచిహ్న మైంది టిబెట్టు, మంగోలియా, భారతదేశం, చైనాలలో లభ్యమైన అనేక అపురూప మైన వ్రాతప్రతులు, దారుశిల్పఖండాలు ఈ గ్రంథాలయంలో వున్నాయి త్రిపిటకాలకు సంబంధించిన పూర్తి గ్రంథ సముదాయమంతా–గాండ్జూర్‌కు సంబంధించి 108 సంపుటాలు, దాండ్జూర్‌కు సంబంధించి 225 సంపుటాలు ఈ గ్రంథాలయంలో వున్నాయి

బౌద్ధులలో పసుపు పచ్చని టోపీ ధరించె తెగకు మూల పురుషుడైన త్సాంగ్ ఖాపా రచించిన గ్రంధాలతోపాటు 5 వ దలైలామా రచించిన 21 సంపుటాలు ఈ గ్రంథాలయంలో అమూల్యమైనవి మిగిలిన ఇతర ఆసక్తిదాయకమైన గ్రంధాలలో ప్రముఖ భారతీయ చరిత్రకారుడు, తత్వవేత్త తారనాథ్ రచించిన అనేక సంపుటాలు, టిబెట్టు మంగోలియా, బుర్యాతియాలలోని బౌద్ధవిహారాలలో తత్వశాస్త్ర బోధనాపద్ధతికి ఆద్యుడైన గంచెన్, యూమ్యాన్ షాద్పా గ్రంధాలు వున్నాయి ఈ గ్రంథాలు దారుచిత్రాలలో ఎక్కువభాగం పసుపుపచ్చని, గోధుమ సిల్కుబట్టలతో బైండువేయబడి అత్యంత అందంగా ఉన్నాయి ఆధునిక గ్రంధాలుసైతం ఈ గ్రంథాలయంలో లభిస్తాయి బౌద్ధులు, బౌద్ధమతానికి సంబంధించి సోవియట్ యూనియన్‌లో ప్రచురించబడిన సాహిత్యాన్నంతటినీ బౌద్ధభిక్షువులు సేకరించారు సర్వేపల్లి రాదాకృష్ణ రచించిన భారతీయ తత్వశాస్త్రం ,'ధమ్మపద' గ్రంధాల రష్యన్ భాష తర్జుమాలు వారివద్ద వున్నాయి

నేను గ్రంథాలయాన్ని వీడి బౌద్ధ ఆలయాలకు వెళ్ళాను బుర్యాత్ వాస్తుశిల్పులు ఆ ఆలయాలను 1945–47 ప్రాంతంలో నిర్మించారు ఒకేమారు రెండింటిలోనూ ప్రార్థనలు జరుగుతున్నాయి బాందిదో – ఖాంబో లామాతో సహా 30 మంది బౌద్ధభిక్షువులూ, ఇవోల్గా ఆరామానికి సంబంధించిన అధిపతి వాటిలో పాల్గొన్నారు

భక్తులలో కొంత మంది ఒక ఆలయంలో ప్రార్థన జరిపిన అనంతరం రెండవదానికి వెళుతున్నారు వాతావరణం 40 డిగ్రీల సెంటిగ్రేడులో అత్యంత శీతలంగా వుంది అయినప్పటికీ బౌద్ధ మత విశ్వాసులు తమ టోపీలను తీసివేసి ఒక ఆలయాన్నుండి మరొక ఆలయానికి వెళ్ళే త్రోవలోగల ప్రతి స్థూపం ఎదుటా మోకరిల్లి ప్రార్థనలు జరిపారు బౌద్ధ భిక్షువులు సైతం తమ టోపీలను తీసివేసి ఆలయంలో ప్రవేశించేముందు ప్రార్థనలు చదువుతున్నారు

నేను ఇంతకు పూర్వమే చెప్పినట్లుగా నూతన సంవత్సరాదినాడు బుద్ధుని స్మృతి చిహ్నంగా పెద్ద అనుష్ఠానం జరిగింది ఆ రోజు ఉదయం బౌద్ధ భిక్షువులు జరిపిన ప్రార్థనను తర్జుమాచేసి చెప్పవలసినదిగా నేను కోరాను ఆ ప్రార్థనా పాఠం ఇది

"సకల గోచర, అగోచర పదార్థాలూ, నాకు సన్నిహితులైన వారు, దూరంగా వున్నవారూ ఉభయులూ సౌఖ్యంగా ఉందురుగాక, సృష్టిలోని ప్రతివస్తువూ సంతోషంగా వుండుగాక, ఒకరికొకరు హానిచేసుకొనడం లేదా ఒకరినొకరు ద్వేషించడం కూడదు ఇతరులకు ఎలాంటి చెడునూ వాంఛించకూడదు తనబిడ్డను రక్షించడానికి ఒక మాతృమూర్తి తనజీవితాన్ని త్యాగం చేసేరీతిగా సకలప్రాణులనూ నీవు ప్రేమించాలి మీరు ఎచ్చట వున్నప్పటికీ సోదరులారా ! వివేకజ్ఞాన సంపన్నుడైన బుద్ధుని స్మరించండి మీకు భయ సందేహాలేవి ఉండవు "

కొన్ని సమయాల్లో ఈ ప్రార్థనతోపాటు సంగీతంకూడా వుంటుంది ఈ సంగీతం నేపాల్, టిబెట్టులోని బౌద్ధారామాలలో ఉన్న చందంగానే నాకుఅనిపించింది ఈ ప్రార్థనలు జరిపిన మండపం బుద్ధుడు, త్సాంగ్ ఖాపా బౌద్ధ మతానికి చెందిన తదితర దేవుళ్ళకు సంబంధించిన అసంఖ్యాక చిత్రాలతోనూ, విగ్రహాలతోనూ అలంకరింపబడింది "సంశరణఖుర్ది" (జీవితచక్రం) – బుద్ధుని జీవితానికి సంబంధించిన చిత్తరువులతో అలంకరించిన రంగు రంగుల పట్టు పటాకాలు ఆలయం పైకప్పునుండి వ్రేలాడుతున్నాయి ఆలయం వెలుపల దారు చిత్రాలతో అలంకరించబడి వున్నది బౌద్ధ సంప్రదాయక వర్ణాలైన పసుపు పచ్చ, గోధుమరంగులలో చిత్రీకరించబడి వుంది

బౌద్ధుల పీఠాధిపతి ఈ మతానుష్ఠానంలో నిమగ్నమైవున్నందున అది ముగిసే

వరకూ నేను వేచివుండవలసివచ్చింది సరిగ్గా రెండు గంటలకల్లా బౌద్ధభిక్షువులు ప్రార్థన ముగించి తమ తమ వివాసాలకు వెళ్ళిపోయారు అది నేత్రానందకరమైన దృశ్యం ప్రత్యేకించి నా వెంటవచ్చిన ఫోటోగ్రాఫర్ మహదానందంచెందాడు పసుపు పచ్చని గోధుమరంగు ఆచ్ఛాదనలను భుజస్కందాలపై ధరించిన లామాలు – నేపధ్యంలో మిలమిలలాడే తెల్లని మంచు – నిజంగానే ఈ దృశ్యం నయనానంద కరంగావుంది

సోవియట్ యూనియన్ బౌద్ధుల కేంద్ర తత్వజ్ఞాన సమాజకార్యాలయంవున్న భవనానికి నన్ను ఆహ్వానించారు దయతోకూడిన చిరునవ్వుతో, కుశల ప్రశ్నలతో గొంబోయెవ్ మమ్ములను ఆహ్వానించాడు నాయీ పర్యటన నాకు సంతృప్తికరంగా వుందా ? లేదా ? నేను ఊహించినదానికీ చూసినదానికీ ఏమైనా భిన్నంగావుందా ? బుర్యాతియా నాకు నచ్చిందా, మొదలగు అనేక విషయాలను ఆయన వాకబు చేశాడు బౌద్ధపీఠానికి – సోవియట్ ప్రభుత్వానికీ మధ్యగల సంబంధాలను గురించి వివరించవలసినదిగా, మామధ్య జరిగిన సుహృద్భావ పూరితమైన సంభాషణా సమయంలో నేను సోవియట్ బౌద్ధుల పీఠాధిపతిని అడిగాను దానికి ఆయన ఈ విధంగా ప్రత్యుత్తర మిచ్చారు

"మనదేశంలో పరస్పరం విభిన్నమైన అనేక మతాలు, తెగలు వున్నాయి అవన్నీ వాటి విద్యా, ప్రభుత్వ దృష్టిలోనూ సమానమైన హక్కులను అనుభవిస్తున్నాయి సోవియట్ ప్రభుత్వం తన పౌరులకు భావ స్వాతంత్ర్యాన్ని ఇచ్చింది ఈ హక్కు సోవియట్ రాజ్యాంగంలో విశేషించబడి వున్నది అధికారులందరూ దీనిని ఖచ్చితంగా పాటిస్తున్నారు

"ఇక మా సంబంధాలకు సంబంధించినంత వరకూ – అంటే ప్రభుత్వమూ– మా బౌద్ధపీఠానికీ గల సంబంధాలకు సంబంధించినంతవరకు సక్రమంగా వున్నాయని నేను భావిస్తున్నాను ప్రజల సుఖ సంతోషాలు – సౌభాగ్యమే ధ్యేయంగాగల సోవియట్ వ్యవస్థను మేము గాఢంగా గౌరవిస్తాము, బలపరుస్తాము అది సకల విజయాలనూ చేపట్టాలని మేము కాంక్షిస్తాము సోవియట్ యూనియన్‌లో మత స్వాతంత్ర్యం ఖచ్చితంగా పాటించబడుతున్నదనీ గౌరవించబడుతున్నదనీ చెప్ప డానికి ఇక్కడ కొన్ని వాస్తవ పరిస్థితులు విదితంచేస్తున్నాయి నిర్ణీత సమయాల్లో సోవియట్ యూనియన్‌లో ప్రభుత్వసంస్థలకు ఎన్నికలు జరుగుతాయి ఇతర సమస్త

ప్రజలకు మల్లేనే మా దాజాన్‌లోని బౌద్ధభిక్షువులకు ఓటింగ్ హక్కు, ఎన్నిక లలో పాల్గొనే హక్కువుంది.

ఇటీవలనే మా దాజాన్‌కు నూతన రహదారి మార్గం వేయబడింది. చారిత్రక చిహ్నమైన గుసినూ జెర్కో బౌద్ధాలయం మరమ్మత్తుల ఖర్చును సోవియట్ ప్రభుత్వం భరిస్తున్నది. మా కోర్కెపై మా ఆరామానికి విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తున్నది. మా బౌద్ధారామానికి వంటచెరకును రవాణా చేసుకోవడానికి తరచూ మేము ప్రభుత్వ సంస్థలను ట్రక్కులు అడుగుతుంటాము. వాటిని మాకు ఎన్నడూ నిరాకరించలేదు. ప్రభుత్వానికీ, మాకుమధ్యగల సంబంధాల వాస్తవ పరిస్థితిని వివరించడానికి ఈ ఉదాహరణలు చాలు." సోవియట్ యూనియన్‌లో బౌద్ధపీఠం ఎలా నిర్వహింపబడుతున్నదీ, దానిస్వరూపాన్ని గురించీ వివరించవలసినదిగా నేను గౌరవనీయులైన దాందిదో - ఖాంబోలామాను అడిగాను. దానికాయన ఇలా సమాధాన మిచ్చారు.

"బౌద్ధమతంపై విశ్వాసం గల వారిచ్చే విరాళాలపై మేము జీవిస్తున్నాము. మాకు నిధుల కొరత ఎన్నడూ లేదు. మా సంస్థ స్వరూపానికి సంబంధించినంత వరకూ అది ప్రజాతంత్ర సూత్రాలపై నిర్మితమైనదని నేను చెప్పగలను. సోవియట్ యూనియన్‌లోని బౌద్ధులందరికీ ఆధిపత్యం వహిస్తున్న సోవియట్ బౌద్ధుల కేంద్ర పీఠంయొక్క పాలకవర్గాన్ని బౌద్ధభిక్షువుల బౌద్ధ మతానుయాయుల సర్వసభ్య సమావేశం ఎన్నిక చేస్తుంది. ఈ కేంద్రసంస్థ బౌద్ధుల మతజీవనాన్ని నిర్వహిస్తుంది. బౌద్ధాలయాలు, ఆరామాలు, విహారాలు, చైత్యాలు తదితర ఆస్తిపాస్తులన్నీ ఈ సంస్థ అజమాయిషీలో వుంటాయి

"ప్రతి ఆరామానికీ ఒక అధిపతివుంటాడు. విశ్వాసుల మండలివుంటుంది. వీటిని సైతం సర్వసభ్య సమావేశాలే ఎన్నుకుంటాయి."

సోవియట్ బౌద్ధుల మతైక సెలవుదినాలగురించి నేను తర్వాతి ప్రశ్న అడిగాను. దీనికి గొంబొయేవ్ ఈ దిగువ సమాధానమిచ్చారు :

"సోవియట్ యూనియన్‌లో నివశించే బౌద్ధులు ఆరు ప్రధాన సందర్భాలలో మాత్రమే శలవు దినాలను పాటిస్తారు. వీటిలో ఐదు బుద్ధుని స్మృతికి అంకితమైనవి. ఆరవది ప్రముఖబౌద్ధ సంస్కర్త త్సాంగ్‌ఖాపా స్మృతికి సంబంధించింది. ఈ సంద

ర్భాలను మేము ఖురల్స్ అంటాము త్సాంగ్‌ఖాపా పేరు ప్రస్తుతం సోవియట్ యూని యన్ బౌద్ధులలో అత్యధిక సంఖ్యాకులు నివసించే ప్రాంతాలలో బౌద్ధమతవ్యాప్తితో ముడిపడివుంది

"వీటిలో మాకు అత్యంత పవిత్రమైన శలవు దినం జగన్ - సారాఖురల్ లేదా "శ్వేత చంద్రోదయపు శలవుదినం" బౌద్ధుల క్యాలెండర్ ప్రకారం ఇది నూతన సంవత్సరారంభం మహాయాన సంప్రదాయానికి సంబంధించిన బౌద్ధ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం జగన్-సారా తొలి వసంతమాసం ఈ శలవు దినాన్ని బుద్ధదేవుని సంస్మృతికి వినియోగిస్తాము జగన్‌సారా సందర్భంలో ప్రతి బౌద్ధమత విశ్వాసీ తన పాపాలను ప్రక్షాళనం చెసుకొంటాడు వచ్చే ఏదాదికై ఉత్తమ గుణాలను సంతరించుకొంటాము

"బుర్యాత్స్ కాల్మిక్స్ తువీనియన్లు బౌద్ధమతంలో విశ్వాసంగల తదితరులు శలవుదినాలకు చాలాకాలం ముందునుండే ఈ ఉత్సవాంకు సన్నాహాలు ప్రారంభిస్తారు తమ ఇండ్లను రజాయిలతోను ఎంబ్రాయిడరీలతోను పువ్వులతోను అలంకరిస్తారు వీధులనుకూడా కళకళలాడేలా తీర్చిదిద్దుతారు నూతనవస్త్రాలు తయారు చేస్తారు జగన్‌సారా శలవులు 15 రోజులపాటు వుంటాయి 'శ్వేతచంద్రోదయం' తొలినాడు బౌద్ధమతస్తులు ఆలయాలలోనూ, ఆరామాలలోను సమావేశం కాసాగుతారు ఈ శలవులు "సిదార్" అనే పవిత్ర కార్యక్రమంతోటి ప్రారంభమౌతాయి వీటిలో బౌద్ధారామపెద్ద, బౌద్ధ భిక్షువులు, బౌద్ధ మతస్తులందరూ పాల్గొంటారు. సిదార్ ముగిసిన పిమ్మట లామాలు, ఆలయానికి సంబంధించిన వారందరూ, ఆ ఆలయ అధిపతి "షిరేతుయ్"ని అభినందిస్తారు బహుమతులను, ఖావకాలను (ఖరీదైన ఆభరణాలతో అలంకరించి ప్రత్యేకంగా తయారుచేసిన పటాకాలు)బహూకరిస్తారు ఈ బహుమతీ ప్రదానం నూతన సంవత్సర ఆరంభానికి చిహ్నం

జగన్‌సారా శలవు దినాల సందర్భంలో బౌద్ధమతానుయాయుల గృహాల వాకిళ్ళు ఆతిథ్యం ఇవ్వడానికి ఎల్లవేళలా తెరిచి వుంటాయి ప్రతి అతిథికీ సుహృద్భావపూరితమైన ఆతిథ్యం లభిస్తుంది నూతన సంవత్సరంలో సౌఖ్యాన్ని సౌభాగ్యాన్ని కాంక్షిస్తూ గృహమేధులు భిక్ష స్వీకరించవలసినదిగా అతిథులను ఆహ్వానిస్తారు

"ఇంతేకాకుండా ఈ శెలవు దినాలలో లామాలు బౌద్ధ మతానుయాయులు, ఆలయాలు, ఆరామాలలో జరిగే విశ్వానుష్ఠానాలలో పాల్గొంటారు అక్కడ మత ధర్మోపన్యాసాలు, నీతి సూత్రాలు నిర్విరామంగా పఠించబడతాయి మతానుష్ఠాలు జరపబడతాయి. పెద్ద ఆలయాలు లేదా ఆరామాలులేని మారుమూల జిల్లాలను సైతం సారెసారెకూ పర్యటించటంకూడా లామాల విధి"

వారితో నేను జరిపినగోష్ఠిని కాస్త ఆపి యూంబాల్ దోర్జీగొంబొయేవ్‌గురించి కొద్దిగా చెబుతాను ఆయన వయస్సు 70 సంవత్సరాలు జన్మతహా బుర్యాత్ ఆయన తన యావజ్జీవితాన్ని బౌద్ధమత విశ్వాసాలకు అంకితం చేశారు 12 సంవత్సరాల ప్రాయంలోనే ఆయనను ఆయన తలితండ్రులు బౌద్ధారామానికి పంపారు 20 సంవత్సరాల వయసు వచ్చేసరికల్లా ఆయనకు 'గెబ్‌షా' అనే మతబిరుదం లభించింది ఆ పిమ్మట గాబ్జా హోదా చాలాకాలం యూంబాల్ దోర్జీ గొంబొయేవ్ అగ్నిన్స్కలోని బౌద్ధారామ అధిపతిగా వున్నారు సోవియట్ యూనియన్ బౌద్ధుల కేంద్ర తత్వజ్ఞాన సంస్థ ఛైర్మన్‌గా ఆయనను ఎన్నుకొనడంతో 1963 లో ఆయన తన మత జీవితంలో శిఖరాగ్రాన్ని చేరుకున్నారు ప్రస్తుతం ఆయన ఇవోల్గా బౌద్ధారామంలో సామాన్య బౌద్ధభిక్షువులమధ్య వారి సుఖదుఃఖాల్లో పాలుపంచుకుంటూ జీవిస్తున్నారు ప్రాత్తరాహిక బౌద్ధమతానికి సంబంధించిన చరిత్ర తత్వశాస్త్రాల్లో అఖండ పండితుడిగా యూంబాల్ దోర్జీ గొంబొయేవ్ సోవియట్ బౌద్ధులలో గొప్ప ప్రతిష్ఠ నార్జించుకున్నారు ఆసియాలోని బౌద్ధదేశాలలో ఆయన సుపరిచితుడు, గౌరవించబడుతున్న వ్యక్తి ప్రపంచ శాంతి సమితి సభ్యుడు యూంబాల్ దోర్జీ గొంబొయేవ్ వృద్ధాప్యంలో వున్నప్పటికీ ఆగ్నేయాసియాలోని తన సాటి మతానుయాయులను కలుసుకొనడానికి సర్వ సంసిద్ధంగా సుదీర్ఘ ప్రయాణాలు సాగిస్తారు "భూతలంమీద ఎలాంటి యుద్ధాలులేకుండా శాంతినీ, కిరాయి భావాలు, లేదా అసూయా విద్వేషాలు లేకుండా ప్రతి ఒక్కరిమధ్య మైత్రిని ప్రబోధించిన బుద్ధుని మహాబోధనలకు ఇది అనుగుణ్యమని ఆయన గాఢవిశ్వాసం ప్రపంచ బౌద్ధుల మహాసభలలో పాల్గొంటూ గొంబొయేవ్ నేపాల్, కాంబోడియా, బర్మా, సింహళం, జపాన్, భారతదేశం, మంగోలియా తదితర దేశాలలోని బౌద్ధ నాయకులందరినీ కలుసుకున్నారు

ఇవోల్గా బౌద్ధారామాన్ని గురించి నేను చెప్పదలచుకొన్న అభిప్రాయాలు

ఇవి. అయితే, బౌద్ధ మతానికి మరో కేంద్రమైన ఆగిన్స్కి దాజాన్‌ను సైతం సంద ర్శించే అవకాశం నాకు కలిగింది ఈ దాజాన్ చీతా ప్రాంతంలోని ఆగిన్స్కి జాతీయ జిల్లాలో వుంది

ఈ బౌద్ధాలయాన్ని 1810 లో రష్యన్ వాస్తుశిల్పులు నిర్మించారు. ఆగిన్స్కి స్టెప్పీలో నివసించే ఎనిమిది బుర్యాత్ తెగలు విరాళంగాయిచ్చిన ధనంతో ఈ నిర్మాణం జరిగింది ఇదిఇంకా పనిచేస్తూనేవుంది ఇది చాలాకాలం గ్రంథముద్రణా కేంద్రంగా వాసిగన్నది ఆ ఆరామపు ఆవరణలో దారుశిల్పులు ఒక ప్రత్యేక తరహా ఫలకాలపై అక్షరాలను కత్తిరించి, ఆఫలకాలకు రంగులద్ది అచ్చువేస్తారు బౌద్ధమతంపై ప్రత్యేక పరిశోధనలు జరిపిన బుర్యాత్ పండితులు వ్రాసిన గ్రంథా లతోపాటు టిబెటన్ – మంగోలియన్ నిఘంటువులు, బౌద్ధ సాహిత్య ప్రామాణిక గ్రంథాలు టిబెట్టు భాషలోనికి తర్జుమాచేసిన తత్వశాస్త్రం ఇక్కడ దారుఫలక చిత్రపద్ధతిలో ముద్రించబడినాయి ఆధునిక గ్రంథ ముద్రణాభివృద్ధితో ఈ కేంద్రం తనపూర్వపు విశిష్టతను కోల్పోయింది

ఆగిన్స్కి బౌద్ధా రామం చాలా అందంగా టిబెట్టు రీతిలో నిర్మించిన తెల్లని రెండంతస్తుల భవనం మొదటి అంతస్తులో పెద్దహాలు వుంది దానిలో మతైక ప్రార్థనలు తదితర అనుష్ఠానాలు జరుగుతాయి అసంఖ్యాకమైన బౌద్ధ ప్రతిమలతోటి సంకరణ–ఖార్దులతోటి బుద్ధుడు ఆయన సహచరుల జీవితాల్లో వివిధ ఘట్టాలను అభివర్ణించే చిత్రాలతోటి ఈ హాలు అలంకరించబడి వుంది మాయాదేవి (మైదారి) త్సాంగ్‌ఖాపా మంజుశ్రీ ("శ్వేతవృద్ధుడు") తదితర ఇతర దైవాల చిత్రాలు సైతం ఈ హాలులో అలంకరించబడివున్నాయి గౌతమ బుద్ధుని స్మృత్యర్థం బౌద్ధమతావలంబకులు అత్యంత భక్తిప్రపత్తులు చూపే ఒక చైత్యం (సుబుర్గాన్), ప్రపంచం యొక్క పది దిశలనూ ప్రతిబింబించే ఒక పవిత్రమైన అద్దం సైతం అక్కడ పదిలపరచబడి వున్నాయి

రెండవ అంతస్తులో గ్రంథాలయం వుంది దీనిలో వ్యాఖ్యాన సహిత బౌద్ధమత గ్రంథాలు త్సాంగ్‌ఖాపా, వసుబంధు, ధర్మకీర్తి తదితరులు వ్రాసిన గ్రంథాలూ వున్నాయి టిబెట్టు, భారతదేశం, సింహళం, నేపాల్, చైనా, ఆసియా లోని తదితర బౌద్ధదేశాలలోని బౌద్ధుల జీవన విధానాన్ని అభివర్ణించే గ్రంథాలు

సైతం వున్నాయి అవి ప్రధానంగా ఆగ్నేయాసియాలోని బౌద్ధ మతానుయాయులు బహుమతిగా పంపిన గ్రంథాలు, ఆలయానికి ముందువైపున సంప్రదాయసిద్ధమైన ధూపకలశము ఒక చిన్న చైత్యము (సుబుర్గాన్) వున్నాయి దాజాన్‌లో ఇంకా అనేక చైత్యాలు, స్థూపాలు వున్నాయి

అగిన్‌స్కీ ఆరామానికి సంబంధించిన సకల వ్యవహారాలను బౌద్ధమత గురువుల బౌద్ధమతానుయాయుల ప్రతినిధులతోకూడిన ఒకమండలి అజమాయిషీ చేస్తుంది బౌద్ధమత విశ్వాసుల లామాల సర్వసభ్య సమావేశం ఈ మండలిని ఎన్నుకొంటుంది గోల్సన్ ఝింబా గోంచికోవ్ అధ్యక్షతన ఈ మండలి వుంది గోంచికోవ్ బుర్యాత్ రైతుబిడ్డ ఆయన 1898 లో జాబైకాల్‌స్కీలో జన్మించారు. 9 సంవత్సరాల వయస్సులోనే ఆయనను టిబెటన్ పాఠశాలకు పంపారు అక్కడ బౌద్ధమతాన్ని అధ్యయనంచేశాడు. ఇటీవలి సంవత్సరాలలో గోల్సన్ ఝింబా బౌద్ధమతానికి సేవచేయడానికి అంకితమయ్యారు ఒక బౌద్ధారామంలో గడుపులున్నారు 1963 లో అగిన్‌స్కీ దాజాన్ అధిపతి గొంబొయేవ్ బౌద్ధుల కేంద్ర తత్వజ్ఞాన (థియోలాజికల్) పాలకసంస్థకు చైర్మన్‌గా ఎన్నికయి ఇవోల్గా ఆరామానికి చేరినపుడు, ఆయన స్థానంలో గోంచికోవ్ ఎన్నికయ్యారు

ఈ ఆరామంలో చూడదగిన ఒకపవిత్ర ప్రదేశం ఒక వృక్షం పవిత్రమైన మహాబోధి వృక్షంయొక్క విత్తనాలతో ఇదిపుట్టిపెరిగింది ఈ విత్తనాలను భారతీయ బౌద్ధులు ఈ ఆరామానికి బహూకరించారు బౌద్ధభిక్షువులు, బౌద్ధమత విశ్వాసులు ఉభయులూ ఈ వృక్షాన్ని అత్యంత భక్తి ప్రపత్తులతో అమిత జాగ్రత్తగా చూస్తారు బుర్యాతియాలోని బౌద్ధస్మృతి చిహ్నాలలో గుసినూజర్స్కీ బౌద్ధారామం సైతంవుంది దీనిని ప్రస్తుతం పునరుద్ధరిస్తున్నారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్రం
గ్రంథాలయం
Ac నెం.
హైదరాబాదు-500 044

# సోవియట్ బౌద్ధుల అంతర్జాతీయ సంబంధాలు

సోవియట్ బౌద్ధులు ఇతర దేశాల ప్రజానీకంతో మైత్రీ సంబంధాలను నెలకొల్పుకొనడానికి నిర్విరామంగా ప్రయత్నించారు మంగోలియన్, టిబెటన్, చైనీయ బౌద్ధులతో మైత్రీ సంబంధాలు పురాతన సంప్రదాయాల ప్రాతిపదికపై వున్నాయి అయితే భారత, బర్మా, సింహళం, తదితర ఆగ్నేయాసియా దేశాల బౌద్ధులతో సోవియట్ బౌద్ధులకు చాలా తక్కువ సంబంధం మాత్రమే ఉంది

సోవియట్ బౌద్ధ పీఠం అధిపతులకూ, కాంబోడియా రాజు నరోదమ్ సిహానౌక్‌కూ మధ్య 1956 లో జరిగిన సమావేశం సోవియట్ బౌద్ధుల అంతర్జాతీయ సంబంధాల అభివృద్ధిలో ఒక మైలురాయి

బౌద్ధమత వ్యవస్థాపకుడు గౌతమ బుద్ధుని 25 వ శతజయంతి సందర్భంగా ఢిల్లీలో జరిగిన బుద్ధ జయంతిఉత్సవాలలో సోవియట్ బౌద్ధప్రతినిధులు పాల్గొన్నారు అదే సంవత్సరంలో భారతప్రభుత్వ ఆహ్వానంపై సోవియట్ బౌద్ధులు, ప్రాచ్యదేశాల ప్రజల చరిత్ర, తత్వశాస్త్రం, సాహిత్యం, కళలు, సంస్కృతిపై బౌద్ధమత ప్రభావం గురించి చర్చించేందుకు జరిగిన మహాసభకు హాజరైనారు ఈ మహాసభ సమావేశాలకు అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ, అప్పటి భారత ప్రధాని కీర్తిశేషులు జవహర్లాల్ నెహ్రూ, ఆగ్నేయాసియాకు సంబంధించిన ఇతర ప్రముఖ, ప్రభుత్వ, ప్రజా నాయకులూ హాజరైనారు ఖాట్మండులో జరిగిన నాల్గవ ప్రపంచ బౌద్ధ మహాసభలో సైతం సోవియట్ బౌద్ధ ప్రతినిధులు పాల్గొన్నారు ఆ మహాసభలో సోవియట్ బౌద ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన కీర్తిశేషులు బాందిదో -

ఖాంబో లామా ఇషి – దోర్జి షరపోవ్ ఒక సమావేశంలో ప్రసంగించారు. ఈ ప్రసంగానికి మహాసభ ప్రతినిధులందరూ హర్షామోదాలు తెలిపారు. సోవియట్ బౌద్ధులతరపున బుద్ధదేవుని మహత్తరబోధనలకు కట్టుబడివున్న ప్రతినిధులందరూ మానవజాతికి శాంతి సౌఖ్యాన్ని సాధించే పవిత్ర కర్తవ్య సాధనకై తమ కృషిలో ఐక్యం కాగలరన్న దృఢ విశ్వాసాన్ని ప్రకటిస్తూ ఆయన ఆ మహాసభను అభినందించారు. సోవియట్ యూనియన్‌లోని బౌద్ధుల జీవన సరళినిగురించి సైతం ఆయన ప్రసంగించారు.

నేపాల్‌లో బుద్ధుని స్మృతికి సంబంధించిన స్థలాలను సోవియట్ ప్రతినిధి వర్గం సందర్శించారు. నేపాల్ రాజదంపతులచే స్వాగత సత్కారాల నందుకున్నారు. ఖాట్మండును విడిచి వెళ్ళేముందు నేపాల్ మత నాయకులకూ, ప్రజానాయకులకూ మహాసభలో పాల్గొన్న బౌద్ధప్రతినిధి వర్గాలకూ బాందిదో – ఖాంబో – లామా, షర్‌పోవ్ విందుచేసారు.

నేపాల్, భారత దేశాలలో ఎల్లెడలా సోవియట్ ప్రతినిధి వర్గం అఖండ స్వాగత మందుకున్నది – స్వదేశం తిరిగి వచ్చిన పిమ్మట ఎషీ–దోర్జీ షరపోవ్ ఇలా చెప్పారు.

"ఇతర దేశాలలోని బౌద్ధుల జీవనసరళినిగురించి మేము అనేక విషయాలు తెలుసుకొన్నాం. మేము మా మతానుయాయులకు వాటినిగురించి తెలుపుతాము. జాతులమధ్య, దేశాలమధ్య మైత్రిని సంఘటితం చేయడానికి సకలదేశాలలోని బౌద్ధులు కృషిచేస్తారన్నది నేపాల్ భారతదేశాలలో అత్యంత ఆసక్తిదాయకమైన మా పర్యటనవల్ల మేము గ్రహించిన ప్రధాన సత్యం."

1957 జూన్‌లో సోవియట్ ప్రతినిధివర్గ సభ్యుడిగా బాందిదో ఖాంబో లామాషరపోవ్ సింహళాన్ని సందర్శించారు; అక్కడ జరిగిన ప్రపంచ శాంతిసమితి సభలకు హాజరైనారు. సోవియట్ బౌద్ధుల అధిపతి అక్కడ ఒక ప్లీనరీసమావేశంలో ప్రసంగిస్తూ ప్రాచీన బౌద్ధ నాగరికతకు నిలయమైన దేశంలో సమావేశమైన ప్రపంచ ప్రజల శాంతికి సంబంధించిన మహా ఉద్యమ ప్రముఖ నాయకులను అభినందించారు.

సోవియట్ బౌద్ధులు ఆసియా దేశాలలోని తమ సహ మతస్థుల వలెనే అటం, హైడ్రోజన్ బాంబుల పాటవపరీక్షల ప్రమాదం పట్ల తీవ్రంగా కలత చెందు

తున్నారని ఎషీ - దోర్జీ షరపోవ్ చెప్పారు అణ్వస్త్ర పాటవ పరీక్షలను తక్షణమే నిలుపుదల చేయాలనీ, ఆటం హైడ్రోజన మారణాయుధాలను పూర్తిగా నిర్మూలించాలని, విధ్వంసం చేయాలనీ కోరుతున్న లక్షలాదిమంది ప్రపంచ ప్రజలతోపాటు గళమెత్తి కోరాలని సోవియట్ బౌద్ధుల తరపున ప్రపంచ వ్యాపితంగా గల బౌద్ధ మత విశ్వాసులందరికీ ఆయన విజ్ఞప్తి చేశారు "మా మహోపాధ్యాయుడు బుద్ధుని ఆదేశాలను అనుసరిస్తున్న మానవజాతియొక్క సమిష్టి శ్రేయస్సుకూ, సుఖ సౌఖ్యాలకై మేము ప్రార్థిస్తున్నాం దేశాల మధ్య శాంతి వర్ధిల్లు గాక" అని బాండదో - ఖాంబో లామా అన్నారు

ఎషీ - దోర్జీ షరపోవ్ సింహళంలో వున్నప్పుడు అనేక ఆలయాలను సందర్శించి ప్రార్థనలు సలిపారు సింహళంలోని ప్రముఖ మతనాయకులతో సంభాషణలు జరిపారు

యాత్రాస్థలమైన కాండీలో సోవియట్ బౌద్ధుల అధిపతి గొప్ప గౌరవాన్ని పొందారు ఆ ఆలయంలో బుద్ధుని దంతాలను నిక్షేపించిన పవిత్ర పేటికవుంది అది ఆ ఆలయాలయొక్క పవిత్రమైన ఆస్తి ఆ పేటికను యాత్రికుల సందర్శనార్థం ఆలయం వెలుపలికి స్వహస్తాలతో కొని రావడానికి ఆ ఆలయ అధిపతి ఎషీ - దోర్జీ షరపోవ్‌ను అనుమతించారు

సోవియట్ బౌద్ధుల అధిపతి ఆగ్నేయాసియాలోని బౌద్ధమత సంస్థలను సందర్శిస్తూనే విదేశాలలోని బౌద్ధాలయాల అవసరాల నిమిత్తం భూరి విరాళాలిచ్చారు

ఉదాహరణకు సింహళంలో "మహి యాంగన చైత్య" బౌద్ధాలయ నిర్మాణానికి, లుంబినిలో బౌద్ధ చారిత్రకావశేషాలను కనుగొనడం మున్నగువానికి ధనం విరాళంగా యిచ్చారు.

బాండిదో - ఖాంబోలామా షరపోవ్ ఆహ్వానంపై సింహళంనుండి ప్రముఖ బౌద్ధనాయకుడూ, ప్రపంచ శాంతిసమితి సభ్యుడూ అయిన శరణంకరథెరో, ప్రముఖ తత్వశాస్త్రవేత్త డా॥ బెనెరంగమా 1958 వేసవిలో సోవియట్ బుర్యాతియాకు వచ్చారు వారు ఇవోల్గా, గుసినోజెర్స్క్, దాజాన్లను సందర్శించారు అక్కడ బౌద్ధ భిక్షువులతోను, బౌద్ధమతస్థులతోనూ సంభాషణలు జరిపారు

బుర్యాతియా ఆలయాలను సందర్శించిన పిమ్మట థెరో ఇలా చెప్పారు

బౌద్ధలయాలనూ, ఒక ప్రాచీన దాజాన్ పునరుద్ధరణనూ నేను స్వయంగా నా కండ్లారా చూశాను బౌద్ధమతస్తులు తమ మత కర్మలను స్వేచ్ఛగా నిర్వర్తించడం గమనించాను

నేపాల్‌లో జరిగిన ప్రపంచ బౌద్ధమహాసభల సమయంలో సోవియట్ బౌద్ధ మత గురువులకు ఆగ్నేయాసియాలోని పెక్కుమంది బౌద్ధనాయకులతో పరిచయమేర్పడింది సింహళ బౌద్ధుల ప్రతినిధి మలాలశేఖర వారిలో ఒకరు ఈ మహాసభలో అంతర్జాతీయ బౌద్ధ సంఘీభావసంస్థ అధ్యక్షులుగా ఆయన ఎన్నికయ్యారు.

ఆ పిమ్మట త్వరలోనే శ్రీ మలాలశేఖర సోవియట్‌లో సింహళ రాయబారిగా మాస్కోకు వచ్చారు సోవియట్ బౌద్ధపీఠం అధిపతులూ, మలాలశేఖర తమ మైత్రీ సంబంధాలను కొనసాగించారు ఆ రాయబారి బుర్యాతియాను సందర్శించారు అక్కడ ఆయన మతగురువులనూ బౌద్ధమత విశ్వాసులను పెక్కుమార్లు కలుసుకొని సంభాషించారు

నేపాల్‌లోని బౌద్ధసంస్థ "ధర్మోదయసభ" అధ్యక్షులూ అంతర్జాతీయ బౌద్ధుల సంఘీభావసంస్థ ఉపాధ్యక్షులూ అయిన భిక్కు అమృతానంద సోవియట్ బౌద్ధుల కేంద్రతత్వజ్ఞాన పాలనాసంస్థ ఆహ్వానంపై ఒకమాసంపాటు సోవియట్‌లో వున్నారు మాస్కో, లెనిన్‌గ్రాడ్‌లలో పర్యటన సమయంలో ఆయన నేపాల్‌లో ఆధునిక బౌద్ధమతంగురించి ఉపన్యాసాలు చేశారు ఓల్గాగ్రాడ్, సోచి, సుహూమి ప్రాంతాలను సైతం శ్రీ అమృతానంద దర్శించారు సోవియట్ యూనియన్‌లో బౌద్ధుల జీవితసరళిని గురించి పూర్తిగా అవగాహన చేసుకునేందుకై అటుపిమ్మట ఆయన బుర్యాత్ అటానమస్ సోవియట్ రిపబ్లిక్‌కు వెళ్ళారు బాందిదో-ఖాంబోలామా షరపోవ్, తదితర బౌద్ధ నాయకులు తోడురాగా బుర్యాతియాలో శ్రీ అమృతానంద బౌద్ధాలయాలను సందర్శించారు మతప్రార్థనలకు హాజరైనారు తరుచుగా బౌద్ధమతస్తులతో సంభాషించారు వారివారి స్వగృహాల్లో వారిని కలుసుకొని మాట్లాడారు అమృతానంద తమ స్వదేశం వెళ్ళేముందు, మాట్లాడుతూ తను చూసిన ప్రతిదానిపట్ల తన సంతృప్తిని ప్రకటించారు సోవియట్ యూనియన్‌లో తనకు లభించిన మనఃపూర్వకమైన స్వాగతానికి ధన్యవాదాలు చెప్పారు

శ్రీ అమృతానంద ఒక పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ "సోవియట్ యూనియన్‌లో మత విషయాలకు సంబంధించిన వాస్తవ పరిస్థితిని స్వయంగా చూసి

పరిశీలించడమే నా పర్యటన లక్ష్యం సోవియట్‌లో మతానికి సంబంధించి అంతకు ముందు నేను అనేక చెడు విషయాలను విని వున్నాను సోవియట్ యూనియన్‌లో మతానికీ, మత కార్యకలాపాలకూ అవరోధ మేదీలేదని నేను నిర్ణయానికి రావడానికి సోవియట్‌లో ఒక మాసం పాటు నా ఉనికి నాకు అవకాశం కల్పించింది

నేను సనాతన చర్చిలను, యూదు మతస్థుల ఆరాధనా సమాజాలను ముస్లింల మసీదులను చూశాను బుర్యాతియాలోని బౌద్ధాలయాలను సందర్శించే మహదవకాశం నాకులభించింది అక్కడ ప్రార్థనల్లో నేను స్వయంగా పాల్గొన్నాను మతగురు వులతో సంభాషించాను బౌద్ధ మ సు ఎదుట ప్రసంగించాను సోవియట్ యూనియన్‌లో మతసహనం ప్రతిమతం తన స్వీయ మతసూత్రాలనూ, ఆచారా లనూ అనుసరించే హక్కువుందనడంలో నా కెట్టిసందేహమూ లేదు "

శ్రీ అమృతానంద 1965లో రెండవసారి సోవియట్ యూనియన్ పర్యటిం చారు ఈ సారి నేపాల్ బౌద్ధప్రతినిధివర్గ నాయకుడుగా ఆయన ఈ పర్యటన జరిపారు

సోవియట్ యూనియన్ బౌద్ధుల కేంద్ర తత్వజ్ఞాన పరిపాలనా సంస్థ 1960 వేస విలో తనప్రతినిధులను బర్మా, సింహళం, కాంబోడియా దేశాలకు పంపింది ఈదేశా లలోని బౌద్ధులతో మైత్రిని సంఘటితపరచటం, ఆగ్నేయాసియాలో బౌద్ధమత చారిత్రక చిహ్నాలను సందర్శించడం ఈ పర్యటనల లక్ష్యం సోవియట్ బౌద్ధుల అధిపతులు ఈ దేశాలలో వున్న కాలంలో ఆ దేశాలలోని తమసాటి బౌద్ధుల జీవన సరళిని గురించి తెలుసుకున్నారు బౌద్ధుల పవిత్ర ప్రదేశాలను సందర్శించారు బర్మాలో వారు అప్పటికి అంతర్జాతీయ బౌద్ధుల సంఘీభావ సంస్థ అధ్యక్షులుగావున్న యు- చాన్-టున్‌ను సోవియట్ బౌద్ధుల కేంద్ర తత్వజ్ఞాన సంస్థ అతిధిగా సోవియట్ యూనియన్‌లో పర్యటించవలసినదిగా ఆహ్వానించారు ఒక ఏడాది పిమ్మట బర్మా బౌద్ధులు సోవియట్ యూనియన్ సందర్శించారు

సోవియట్ యూనియన్‌లోని బౌద్ధులకూ, ఆసియా దేశాలలోని బౌద్ధులకూ మధ్య ప్రస్తుతం దృఢతరమైన మైత్రీసంబంధాలు ఉన్నాయి సోవియట్‌యూనియన్ జపాన్, సింహళం, నేపాల్, బర్మా, కంబోడియా మంగోలియా దేశాలమధ్య పర స్పరం ప్రతినిధి వర్గాల మార్పిడి క్రమంగా జరుగుతూవుంది. సోవియట్ బౌద్ధులు

ఈ దేశాలలో స్వాగత సన్మానాలను అందుకున్నారు తమపాటి బౌద్ధ మతస్థులకు సంబంధించిన అసంఖ్యాక ప్రతినిధివర్గాలకు సోవియట్ బౌద్ధులు ఆతిథ్యమిస్తున్నారు

7వ ప్రపంచ బౌద్ధ మహాసభలకు హాజరైన సోవియట్ బౌద్ధుల ప్రతినిధి వర్గం అక్కడ చాలామంది తమ పాత మిత్రులను కలుసుకొన్నది

ఆ పర్యటన గురించి సోవియట్ బౌద్ధుల ప్రతినిధి ఝూంబాల్ దోర్జీ గొంబొయేవ్ ఇలా చెప్పారు


"ప్రాచీన బౌద్ధ నాగరికతకు నిలయమైన భారతదేశంలో, ప్రత్యేకించి బుద్ధ భగవానుడు తన అజరామరమైన బోధనలను తొలిసారిగా ప్రకటించిన సారనాథ్ నగరంలో ఈ మహాసభలు జరగడం పట్ల మేము అత్యంత ముగ్ధుల మైనాము భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఈ మహాసభలను ప్రారంభించడం మాకు మహదానందం కలిగించింది

"భారతదేశంలో మా ద్వితీయ పర్యటన అత్యంత ఆసక్తిదాయకంగాను, విజ్ఞాన ప్రపూరితంగానూ వుండగలదని మేము భావిస్తున్నాము ఈ వాతావరణం మాకు అలవాటులేని అసాధారణమైన దైనప్పటికీ, బౌద్ధసంస్కృతికి సంబంధించిన అనేక ఆలయాలను, చారిత్రక స్మృతి చిహ్నాలను సాధ్యమైనంతమేరకు సందర్శించ డానికి మేము ప్రయత్నించాము భారతీయ బౌద్ధులకువలెనే అవి మాకు అత్యంత పవిత్రమైనవి, బౌద్ధమత గురువులు, ప్రజలూ మా ప్రతినిధి వర్గానికి యిచ్చిన మనఃపూర్వక స్వాగతాన్ని మేము ఎన్నడూ మరచిపోము భారతదేశంలోని మత నాయకులతోనూ ప్రభుత్వ, ప్రజానాయకులతోనూ మేము ఆసక్తి కరమైన సంభాష ణలు జరిపాము మతాను స్థానాలలో పాల్గొన్నాము భారతీయులు, సోవియట్ ప్రజల వలెనే శాంతి - భద్రత అన్న ఒకే ఉమ్మడిలక్ష్యంకోసం పోరాడుతుండడం మేము ఎల్లెడలా చూచాము శాంతి సౌభ్రాతృత్వము, మైత్రి, మంచితనం అనే ఈ భావాలనే బుద్ధ భగవానుడు ప్రవచించాడు సోవియట్ యూనియన్, భారతదేశ బౌద్ధులు ఒకే ఉమ్మడి పంథాను అనుసరిస్తున్నారనీ, ఒకే ఆదర్శాలను ఆరాధిస్తున్నా రనీ నాకు దృఢ విశ్వాసం వుంది సోవియట్ భారత ప్రజలమధ్య జయప్రదమైన మైత్రి పెంపొందడానికి, పరస్పర అవగాహనకూ ప్రస్తుతం అవరోధమనేదేమీ లేదని నా మనస్సుకు అనిపిస్తూవుంది"

సారనాథ్ మహాసభలో సోవియట్ బౌద్ధుల ప్రతినిధి సాంఖిడై లికోవ్ అంతర్జాతీయ బౌద్ధుల సంఘీభావసంస్థ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనారు


విదేశీ బౌద్ధసంస్థలతోనూ, సకల దేశాలకు చెందిన ప్రముఖ బౌద్ధనాయకుల తోనూ మైత్రీ సంబంధాలను విస్తరింప చేసుకొని సంఘటితం చేసుకోవాలని సోవియట్ యూనియన్ బౌద్ధుల కేంద్రతత్వజ్ఞాన సంస్థ వాంఛిస్తున్నది

వియత్నాంలో అమెరికా దురాక్రమణ గురించి సోవియట్ బౌద్ధులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు సామ్రాజ్యవాదులు అంటించిన చిచ్చు మొత్తం దేశాన్నే చుట్టి పెట్టింది ఆ దేశ జనాభాలో అత్యధిక సంఖ్యాకులు బౌద్ధమతావలంబకులు. వియత్నాం ప్రజల న్యాయ సమ్మతమైన పోరాటం పట్లనే సోవియట్ బౌద్ధుల సాను భూతి పూర్తిగావుంది సోవియట్ యూనియన్ బౌద్ధుల కేంద్ర తత్వజ్ఞాన సంస్థ ఆహ్వానంపై మంగోలియన్ బౌద్ధ ప్రతినిధి వర్గం ఇటీవలనే మా దేశంలో పర్య టించింది వారు జారీచేసిన సంయుక్త ప్రకటనను సోవియట్‌లో అత్యంత పెద్ద దిన పత్రికలలో ఒక టైన్ ఇజ్వెస్తియా ప్రకటించింది దక్షిణ వియత్నాంనుండి అమెరికా సేనలు వైదొలగాలని సోవియట్ యూనియన్ మంగోలియా బౌద్ధులు తమ సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు ఉత్తర వియత్నాంపై అమెరికా కొన సాగిస్తున్న ఆటవికమైన బాంబు దాడులను విలిపివేయాలని కూడా వారు డిమాండ్ చేశారు



మందిరం ముందు
ఒక
మతానుయాయి


ఇవోల్గా బౌద్ధారామం
స్తూపాలు.





మందిరంముందు బౌద్ధ సన్యాసులు.








ఇవోల్గా బౌద్ధారామంలో ప్రార్థనలు పఠిస్తున్న బౌద్ధ సన్యాసులు.






సోవియట్ బౌద్ధుల అధిపతి
బాందిదో ఖాంబోలామా
జాంబాల్ దోర్జి గోంబజెవ్



సోదర బౌద్ధుల ఆహ్వానంపై,
సోవియట్ యూనియన్‌ను
సందర్శించిన సింహళ
బౌద్ధ ప్రతినిధివర్గం



యు. యస్. యస్. ఆర్.లోని బౌద్ధులకు విస్తృతమైన అంతర్జాతీయ సంబంధాలున్నాయి. ఆసియా దేశాలనుండి సోదర బౌద్ధులు తరచు వారివద్దకు అతిథులుగా వస్తుంటారు. ఇవోల్గా బౌద్ధారామంలో బౌద్ధ మతానుయాయుల నుద్దేశించి నేపాల్ బౌద్ధ నాయకుడు అమృతానంద ప్రసంగిస్తున్న దృశ్యం.

ఒక గౌరవనీయ అతిథితో సమావేశం.





బుర్యాత్ బౌద్ధ గ్రంథాలలోని భాగాలు.



గోల్యాన్ ఊంబా గోన్చికోవ్-
అగిన్స్క్ బౌద్ధారామ అధిపతి.







ఒక బుర్యాత్ గ్రామం.






ఇవోల్గా ఆరామంలో బౌద్ధ దేవతా విగ్రహాలను పవిత్రంగా భద్రపరచి వుంచారు.

బౌద్ధ వ్రాతప్రతులను అధ్యయనం చేస్తున్న
క్సెనియా గెరాసిమోవా అనే పరిశోధనా కార్యకర్త





ఉలాన్-ఉదెకో — బుర్యాత్ ప్రభుత్వ ఒపెరా
మరియు బ్యాలే మందిరం.



బుర్యాత్ విద్యార్థుల ఔత్సాహిక నృత్యబృందం
'నాదన్' అనే హాస్య నృత్యాన్ని
ప్రదర్శిస్తున్నారు.

# రష్యా, సోవియట్ యూనియన్‌లో బౌద్ధమతంపట్ల ఆసక్తి

అనేక శతాబ్దాల ప్రాచీనమైన బౌద్ధసంస్కృతి వారసత్వం ప్రపంచంలోని ప్రముఖ ప్రాచ్యభాషా వేత్త లందరినీ ఎన్నడో చాలాబాగా ఆకర్షించింది యూరప్, ఆసియా అమెరికాకు చెందిన అనేకమంది పండితులు బౌద్ధదేశాల సాహిత్యం, తత్వశాస్త్రం, చరిత్ర, కళలను అధ్యయనం చేయడానికి తమజీవితాలను అంకితం చేశారు పశ్చిమదేశాలకంటే చాలాముందు గానే రష్యాలో బౌద్ధమతంపట్ల ఆసక్తి రేకెత్తింది ఈ మతస్తులు దేశదక్షిణ సరిహద్దుల్లోనూ తూర్పు సరిహద్దుల్లోనూ నివసించడమే దీనికి కారణం ఈ ఆసక్తి నిజంగా ఎప్పుడు ప్రారంభమైందో నేను ఖచ్చితంగా తేదీలు చెప్పలేను కానీ 1716లో పీటర్ ది గ్రేట్, చైనీయుల, టిబెట్టన బౌద్ధమతాన్ని అధ్యయనం చేయడానికి మతగురువుల ప్రతినిధి వర్గాన్ని ఒకదానిని పెకింగ్ పంపారనడం స్పష్టం ఈ ప్రతినిధి వర్గ సభ్యులలో ఒకరు తొలిసారిగా రష్యన్ భాషలో బుద్ధుని జీవితాన్ని అభివర్ణిస్తూ గ్రంథం బహూకరించారు ప్రముఖ రష్యన్ చిత్రకారుడు జి మిల్లర్ బౌద్ధమతాన్ని అధ్యయనం చేశాడు బౌద్ధ మతానికి సంబంధించిన సృష్టివిషయక శాస్త్రం, ప్రాచీన బౌద్ధ శిల్ప కళాకృతులు, బౌద్ధారామాలలో జీవిత సరళి, సిద్ధార్థ గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర మున్నగు విషయాలపై రష్యన్ అకడమీషియన్ పాలాస్ పెక్కువిలువైన గ్రంథాలను రచించారు ఇంకా పెక్కుమంది ఇతర రష్యన్ శాస్త్రవేత్తలు సైతం బౌద్ధ మతంపట్ల ఆసక్తి వహించారు

రష్యన్ ప్రాచ్యభాషా పరిశోధనలో ప్రగతిశీల ధోరణికి ప్రముఖ ప్రతినిధులలో ఒకరైన అకడమీషియన్ వాసిలి వాస్సిలియేవ్ రష్యాలో బౌద్ధమత అధ్యయనానికి పునాదులు వేశారు

వాస్సిలియేవ్ ఒక గుమాస్తా కుమారుడు, నిజ్నీ నవ్గోరోద్‌లో 1818 ఫిబ్రవరి 20 వ తేదీన ఆయన జన్మించాడు ఆయన తన 16 వ ఏట, కజాన్ విశ్వవిద్యాయంలో భాషా తత్వ శాస్త్ర భాగంలోని ప్రాచ్యభాషా విభాగంలో చేరాడు అక్కడ మంగోలియన్ భాషను అధ్యయనం చేశాడు మంగోలియా విషయాల్లో సుప్రసిద్ధ ప్రవీణుడైన ఓ కోవలేవస్కీ వద్ద వాస్సిలియేవ్ విద్య నభ్యసించాడు కొవలేవస్కీ సలహానమసరించి, వాస్సిలియేవ్ ప్రాచ్యభాషా సిద్ధాంత సమస్యలు, ప్రత్యేక విషయంగా బౌద్ధమతం అధ్యయనం చేశారు ఆ కాలంలో ఇవి పరిశోధించబడని విషయాలు మంగోలియాలో బౌద్ధమత ఆధారాల గురించి వాస్సిలియేవ్ అధ్యయనం చేయనారంభించారు అచిర కాలంలోనే తన 19వయేటనే అయన "బౌద్ధ మతస్తుని భావన – అల్తాన్ గెరెలా కృషి" అన్న పేరుతో తాను మాస్టర్స్ డిగ్రీ కోసం వ్రాసిన థీసిస్‌ను సమర్థించుకో గలిగారు

బౌద్ధమతాన్ని గురించి అపారమైన విజ్ఞానార్జనకై వాస్సిలియేవ్ మంగోలియా వెళ్ళారు 1840లో మత యాత్రికుల బృందంలో సభ్యుడిగా పెకింగ్‌కువెళ్ళి అక్కడ 10 సంవత్సరాలపాటు గడిపారు చైనాలో ఆయన టిబెట్టు, చైనీస్, సంస్కృత భాషలను క్షుణ్ణంగా అభ్యసించారు

అలుపూ సొలుపూ ఎరుగని నిర్విరామ కార్యకర్త వాస్సిలియేవ్, టిబెట్టు, భారతదేశం, చైనాలలో బౌద్ధ మతానికి సంబంధించిన అమూల్యమైన సమాచారం అత్యధికంగా సేకరించారు బౌద్ధ సూత్రాలను గురించిన మొత్తం చైనా గ్రంధాల తర్జుమాలను, నకళ్ళను, సమీక్షలనూ, తత్వశాస్త్రం, చరిత్రకు సంబంధించి అత్యధిక సంఖ్యలో గల చైనా, టిబెట్టు గ్రంధాలనుండి కొన్ని పార్శ్వ భాగాలను ఆయన తనతోపాటు రష్యాకు తీసుకొని వచ్చారు వాస్సిలియేవ్ కజాన్‌కు తిరిగి వస్తూనే ఆ విశ్వవిద్యాలయంలో చైనా మంచూరియన్ భాషలకు ఆచార్యుడైనాడు అయినప్పటికీ ఆయన చాలాకాలం అక్కడ వుండలేదు 1855లో ఆయనసెయింట్ పీటర్స్‌బర్గ్‌కు వెళ్ళారు ఈ కాలం ఆయన జీవితంలో అత్యంత ఫలప్రదమైన కాలం "బౌద్ధ తత్వశాస్త్ర మూలసూత్రా" లపై ఆయన ఈ కాలంలోనే థీసిస్ వ్రాశారు

కరస్పాండింగ్ సభ్యునిగా ఎన్నికయ్యారు. తనమృతికి కొద్దికాలం పూర్వమే రష్యన్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు సభ్యునిగా ఎన్నికయ్యారు "బౌద్ధమతము - దాని ఉపశాఖలు, చరిత్ర, సాహిత్యం" అనే ఆయన ఉత్కృష్టగ్రంథం 1878 లో ప్రచురించ బడింది ఈ గ్రంథం బౌద్ధమత అధ్యయనంలో ప్రాముఖ్యమైనపాత్ర వహించింది

వాస్సిలియేవ గ్రంథ రాశిలో బృహత్‌గ్రంథం మఖ్యాజుత్ ఎట్టికి వ్యాఖ్య ఇది బౌద్ధ పారిభాషిక నిఘంటువు ఈ గ్రంథం మఖ్యాజుత్ ఎట్టి నిఘంటువు 9565 బౌద్ధ పారిభాషిక పదాలకు వాఖ్యానసహిత వివరణను ఇస్తుంది వ్రాతప్రతులు, బౌద్ధసాహిత్య పారశాలలకు సంబంధించిన సమీక్ష, టిబెట్టులోని బౌద్ధమత చరిత్ర, తారానాధ్ రచించిన భారతదేశంలో బౌద్ధమత చరిత్రఅన్న గ్రంథానికి రష్యన్ తర్జుమా మున్నగునవి ఆయన బృహత్ గ్రంథాలలో వున్నాయి.

వాస్సిలియేవ్ రచించిన గ్రంథాలు పరిశోధనా కృషికి అత్యంత ప్రాధాన్యం గలవి బౌద్ధమత పర్యాలోకన అన్న ఆయన గ్రంథం బౌద్ధమతంపై ఆయన అభిప్రాయాలను సంక్షిప్తరూపంలో తెలుపుతుంది. బౌద్ధమత అధ్యయన పద్ధతులను బోధిస్తుంది ఈ గ్రంథం నూతన భావాలు, సాహసోపేతమైన ఊహాపోహాలు, స్వీయ భాష్యాలతో కూడివుంది ఫ్రెంచి శాస్త్రవేత్త ఇ బర్నొఫ్‌యొక్క ప్రాథమిక కృషితో, అది యూరప్‌లోని బౌద్ధమత పరిశోధనకు పునాదులు వేసింది

వాస్సిలియేవ్ తన 82 వ ఏట 1900 ఏప్రిల్ 27 వ తేదీన సెయింట్ పీటర్స్ బర్గ్‌లో మరణించారు రష్యన్ ప్రాచ్యభాషా పరిశోధనాభివృద్ధితో ఆయన పేరు శాశ్వతంగా ముడిపడి వుంటుంది దానికోసం ఆయన అపారమైన సేవ చేశారు

వాస్సిలియేవ్ విద్యార్థి ఇవాన్ మినయేవ్ ప్రముఖ ప్రాచ్య భాషావేత్త, ప్రతిభావంతుడైన ప్రజాకవి యాత్రికుడు ఆయన తన ఆచార్యుడు వాస్సిలియేవ్ ప్రారంభించిన పరిశోధనలను చేపట్టి కొనసాగించాడు మినయేవ్ సెయింట్ పీటర్స్ బర్గ్ విశ్వవిద్యాలయంలో ప్రాచ్య భాషా విభాగంలో విద్యనభ్యసించాడు ఆ కాలంలో ఆ భాషా విభాగానికి వాస్సిలియేవ్ ఆచార్యుడుగా వున్నారు ఆయన ప్రభావం ఫలితంగానే యువకుడైన మినయేవ్‌కు బౌద్ధమత తాత్విక పద్ధతిలో అత్యంత ఆసక్తి కలిగింది

అయినప్పటికీ మినయేవ్ తన స్వీయ పథాన్ని రూపొందించుకొన్నారు.

ఆయనకు పూర్వపు రష్యన్ శాస్త్ర వేత్తలు ఔత్తరాహిక బౌద్ధ మతాన్ని అధ్యాయనం చేశారు తప్ప దాక్షిణాత్య బౌద్ధాన్ని గురించి పట్టించుకోలేదు ఇవాన్ మినయేవ్ దాక్షిణాత్య బౌద్ధ మతాన్ని అధ్యయనం చేసిన తొలి రష్యన్ పండితుడు రష్యన్ బౌద్ధమత అధ్యయనంలో నూతన ధోరణికి ఆయన మూల పురుషుడని చెప్పడం న్యాయం దాక్షిణాత్య బౌద్ధమతానికి సంబంధించిన ప్రాచీన సాహిత్య గ్రంధాలన్నీ ప్రాకృతంలోనూ ఆధునిక భారతీయ భాషలతోపాటు సంస్కృతం, పాలీ భాషల్లోనూ వున్నాయి వీటి అధ్యయనానికి ఆయన తన జీవితకాలంలో అత్యధిక సమయాన్నీ, శక్తి సామర్ధ్యాలను వెచ్చించారు

విశ్వవిద్యాలయంలో పట్టభద్రుడైనపిమ్మట, బౌద్ధమతానికి సంబంధించి పశ్చిమ యూరప్ శాస్త్రవేత్తల గ్రంథాలను ఆకళింపుకొనే నిమిత్తం ఇవాన్ మినయేవ్ 1862 లో విదేశాలకువెళ్లారు బ్రిటిష్ మ్యూజియం, బెర్లిన్ విశ్వ విద్యాలయం, పారిస్ జాతీయ పుస్తక భాండాగారంలో, పాలీ భాషలోవున్న వ్రాత ప్రతులను అధ్యయనంచేస్తూ ఐదు సంవత్సరాలపాటు కృషిచేశారు తన అపార మైన విజ్ఞానానికి ఆయన అక్కడ పునాదులు వేసుకున్నారు ఆ విజ్ఞాన సంపదను చూసి ఆయన సహచరులే తర్వాత అప్రతిభులైనారు

ఇవాన్ మినయేవ్ తన దేశానికి తిరిగి వచ్చిన అనంతరం 1867 లో "ప్రతి మోక్షసూత్ర" అన్నపేరుతో తన తొలి గ్రంథాన్ని ప్రచురించారు, బౌద్ధప్రార్థనా గ్రంథాన్ని తర్జుమాచేశారు ప్రతిభావంతుడైన ఈ పరిశోధకుడు అందించిన అసంఖ్యాకమైన గ్రంథాలలో బౌద్ధమతానికి సంబంధించిన ఈ ప్రాచీన గ్రంథపరిశోధన మొదటిది చరిత్ర, భాషాశాస్త్రం, భారతీయ జానపద గాధలపట్ల ఆయన అపార మైన శ్రద్ధ తీసుకొన్నారు ఈ జానపద ఐతిహాసికగాధలు ప్రతి మతంలోనూ ప్రధానపాత్ర వహించాయనీ, తాత్విక సిద్ధాంతవిధులు దుర్గ్రాహ్యమైన ప్రజా బాహుళ్యానికి వాటిద్వారానే మతంతో పరిచయం ఏర్పడుతుందనేది ఆయన అభిప్రాయం బౌద్ధమత పవిత్రగ్రంథాలు సైతం ఐతిహాసిక పురాణ గ ధలతోను తమ ఆలయాలను అలంకరించే చిత్రాలతోనూ నిండివున్నాయి ఇవాన్ మినయేవ్ వీటిని జాగ్రత్తగా అధ్యయనం చేయడం ద్వారా జటిలమైన మత, తాత్విక విధానంలో లోతైన అవగాహన సంపాదించాడు

మినయేవ్ ప్రధానంగా ఈ ఐతిహాసిక పురాణ గాథలను అధ్యయనం చేయ

డంతోనే సరిపుచ్చుకోలేదు ఆయన తన సృజనాత్మక కృషిని దాదాపు పూర్తిగా బౌద్ధమత చరిత్ర, తత్వశాస్త్రాల పరిశోధనకే వినియోగించారు "బౌద్ధమతము - భౌతిక మూల పదార్థాలు" అనేది అసంఖ్యాక సంస్కృత, పాలీ గ్రంథాల ఆధారంగా మినయేవ్ రచించిన బృహత్ గ్రంథం పేరు "పరిశకు బౌద్ధమతం, దాని పరిణామ క్రమం యొక్క సమగ్ర పర్యాలోకనాన్ని అందించడానికి" తాను ప్రయత్నించానని ఆయన అన్నారు ఇవాన్ మినయేవ్‌లాంటి మహావ్యక్తి ఒక్కరు మాత్రమే ఇలాంటి జటిల సంకీర్ణ సమస్యలను పరిష్కరించగలడు ఇది విజ్ఞానాత్మకమైన పరిశోధనా గ్రంథం ప్రాచ్య భాషాధ్యయనమునేనిధికి ఇది విలువైన కానుక ఈనాటికీ దాని ప్రాధాన్యం తరగలేదు ఆసియా దేశాలలో 1876 లో ఆయన తొలియాత్ర జరిపారు సింహళం వెళ్ళి బౌద్ధుల పవిత్ర ప్రదేశాలనూ, బౌద్ధ కళకు సంబంధించిన ప్రాచీన కళా ఖండాలనూ సందర్శించారు. భారతీయ, నేపాలీ బౌద్ధమతానికి సంబంధించిన పవిత్రమైన ప్రాచీన చిహ్నాలను గురించి తెలుసుకొన్నారు 1879 లో మినయేవ్ భారతదేశాన్ని రెండవ పర్యాయం సందర్శించారు 1885 లో మూడవ పర్యాయం తూర్పు దేశాలకు యాత్ర జరిపారు. తన యాత్రల్లో తాను చూచిన, తెలుసుకొన్న విషయాలను వివరిస్తూ మినయేవ్ వ్రాసిన యాత్రా సందర్శన (ఈ గ్రంథాన్ని సోవియట్ యూనియన్‌లో 1955 లో పునర్ముద్రించారు) అత్యంత ఆసక్తిదాయకమైనది

ఇవాన్ మినయేవ్ తన యాత్రల సందర్భంలో బౌద్ధ సంస్కృతి, కళలకు సంబంధించిన అందమైన అనేక వస్తువులను సేకరించారు. వీటన్నింటినీ సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తుకు సంబంధించిన ఆంత్రపాలజీ (మానవేతిహాస) ఎతినోగ్రఫీ (ప్రపంచ జాతుల చరిత్ర) మ్యూజియంలో భద్రపరిచారు. గ్రంథాల వ్రాతప్రతులను లెనిన్‌గ్రాడ్ ప్రభుత్వ పుస్తకభాండాగారంలో పదిలపరిచారు

ఆయన అకాల మరణం (ఆయన తన 49వ ఏట మృతి చెందారు) ఆసక్తిదాయకమైన తదనంతర గ్రంధ రచననూ, పథకాలనూ అంతం చేసినప్పటికీ ఇవాన్ మినయేవ్ అప్పటికే 130 కి పైగా ఉద్గ్రంథాలను అందించారు ఆయన మరణానంతరం ఆయన విద్యార్థి సెర్గీఓల్డెన్‌బర్గ్ ఆయన రచనలను "బౌద్ధమతంపై నోట్సు, మెటీరియల్స్" అనే పేరుతో సంపుటిగా ప్రకటించాడు. అయితే ఇవాన్ మినయేవ్ బౌద్ధమత అధ్యయానికి చేసిన ప్రధానమైన సేవ ఏమిటంటే, రష్యన్

పాశ్చాత్య శాస్త్రవేత్తల దృష్టిని బౌద్ధతాత్విక వ్యవస్థ వైపుకు తొలుత ఆకర్షించేలా చేసిన వారిలో ఆయన ఒకరు

సెర్జీ ఓల్డెన్‌బర్గ్ (1863 – 1934) పేరు ప్రపంచంలోని ప్రాచ్యభాషా పండితులందరికీ సుపరిచితం ఆయన బౌద్ధ జానపద సాహిత్యం, కళలకు సంబంధించిన చరిత్రను అధ్యయనం చేయడానికి తన యావజ్జీవితమూ అంకితం చేసిన మహోక ప్రముఖ రష్యన్ సోవియట్ పండితుడు

ఆయన 1881లో సెకండరీ స్కూల్‌విద్యను పూర్తిచేశారు తన విద్యలో స్వర్ణపతకాన్ని గెలుచుకున్నారు సెకండరీ విద్యానంతరం ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్ విశ్వవిద్యాలయంలోని ప్రాచ్యభాషా విభాగంలో ప్రవేశించాడు వాసిలీ వాస్సిలియేవ్, ఇవాన్ మినయేవ్‌లాంటి ప్రముఖ పండితులవద్ద పర్షియన్, సంస్కృత భాషలను అధ్యయనంచేసే మహదవకాశం ఆయనకు ఆ విశ్వవిద్యాలయంలో లభించింది

"ప్రాకృతభాష మాగధి – స్వర, శబ్ద శాస్త్రాల సర్యాలోకన" అన్న పేరుతో థీసిస్ పూర్తిచేసి, ఆ విశ్వవిద్యాలయంలో పట్టభద్రుడైనాడు ఆ పిమ్మట ఆయన బౌద్ధ గ్రంథాల ప్రాచీన వ్రాతప్రతులపై పరిశోధన సాగించారు బౌద్ధ ఐతిహాసికగాధల ("భద్రకల్పవాదన, జాతకమాల)పై థీసిస్ వ్రాసి 1894 లో మాస్టర్ డిగ్రీతీసుకొన్నారు

సెర్జీఓల్డెన్‌బర్గ్ సుప్రసిద్ధమైన బర్హాత్ స్థూపంపై గల చిత్రాల అర్థాలను జావాలోని బోరో బోదుర ప్రాచీన కళా ఖండాలపై గల భావాన్ని గ్రహించడానికి ఆయనకు భారతీయ జానపద గాథల యందు గల అపారమైన విజ్ఞానం తోడ్పడింది పురాతన జానపద కవిత్వాన్ని సైతం ఆయన అధ్యయనం చేశారు "బౌద్ధ సాహిత్యంలో మహాభారత సమస్య గురించి" అన్న పేరుతో ఆయన వ్రాసిన గ్రంధం అత్యంత ఆసక్తికరమైనది, ప్రధానమైనది. మధ్య ఆసియాలోని ఎడారి భూముల్లో బయల్పడిన వివిధ భాషల్లోని ప్రాచీన లిఖిత గ్రంధాల భాగాలలోని లిపిభేదనం, భాష్యీకరణ గురించి ఓల్డెన్‌బర్గ్ వ్రాసిన గ్రంధాలు తక్కువ విలువైన వేమీకాదు బౌద్ధ గ్రంథం "ధమ్మపద"కు అత్యంత ప్రాచీన ప్రాకృత పాఠాంతరమైన ఖారోష్టీలో వ్రాసిన లిఖిత గ్రంధాన్ని విశ్లేషించడం ఈ రంగంలో ఆయనచేసిన బృహత్తరకృషి.

1897 లో ఓల్డెన్‌బర్గ్ "బైబ్లియాటికాబుద్ధికా" (బౌద్ధ గ్రంధాలపట్టిక) అన్న పేరుతో ఒకవ్యాస పరంపరను ప్రారంభించారు దానిలో ఔత్తరాహిక, దాక్షిణాత్య బౌద్ధమతాలకు సంబంధించిన అనేక తాత్విక, మతైక విషయాలకు సంబంధించిన గ్రంథాలను ప్రచురించాడు అకడమీషియన్ ఓలెన్‌బర్గ్ ఆధిపత్యాన జరిగిన ఈ కృషిలో కేవలం రష్యన్ పండితులేగాక, ప్రపంచ వ్యాపితంగా గల అనేకమంది ప్రముఖ బౌద్ధ పండితులు తోడ్పడినారు ఇప్పటివరకూ 31 కిపైగా ఈ వ్యాస సంపుటాలు ప్రచురించ బడినాయి

ప్రాచ్యభాషా పరిశోధనలో ఓల్డెన్‌బర్గ్ చేసిన సేవలను పురస్కరించుకొని, ఆయన బ్రిటీష్ రాయల్ ఆసియన్ సొసైటీ, ఫ్రెంచి ఆసియన్ సొసైటీలకు గౌరవ సభ్యునిగా ఎన్నికయ్యారు హీడెల్ బెర్గ్‌లోని బౌద్ధ సాహిత్య అధ్యయన సంస్థ గౌరవాధ్యక్షునిగా, బెర్లిన్, గొట్టిన్‌జెన్ అకాడమీల కరెస్పాండింగ్ సభ్యునిగా, భారతీయ పురాతత్వ పరిశోధనా సంస్థ గౌరవ సభ్యునిగా సైతం ఆయన ఎన్నిక య్యారు అకడమీషియన్ సెర్జీ ఓల్డెన్‌బర్గ్ తనజీవిత చరమ కాలంలో సోవియట్ విజ్ఞాన పరిషత్తు ప్రాచ్యభాషాధ్యయన సంస్థ డైరెక్టరుగా పనిచేశారు

ఉత్తర కజకిస్థాన్‌లోని బొరొవోయి సెటిల్‌మెంటుకు చేరువగా, పైన్‌తోపు దాపులో ఒక సమాధి వుంది

నమ్రతకు చిహ్నంగా ఆ సమాధి ఫలకంపై "భారతదేశ ప్రాచీన భావుకుల విజ్ఞానాన్ని ఈయన తన దేశానికి వివరించాడు" అనే వాక్యంవుంది భారతదేశం లోని, దూర ప్రాంతాలలోని బౌద్ధ సంస్కృతిని అధ్యయనం చేయడానికి తన యావ జ్జీవితాన్ని అంకితం చేసిన ఫయోడర్ షెచర్‌బాట్స్కోయ్ ఈ సమాధిలో నిదురి స్తున్నాడు

ఫయోడర్ ఇప్పోలితోవిచ్ షెచర్ బాట్స్కోయ్ ఒక ప్రభుత్వాధికారి కుమారుడు 1886 సెప్టెంబరు 16న ఒక రష్యన్ కుగ్రామంలో జన్మించాడు జార్స్కోయిసెలో లో తన సెకండరీ విద్యను ముగించి సెయింట్ పీటర్స్‌బర్గ్ విశ్వ విద్యాలయంలో చారిత్రక తత్వశాస్త్ర విభాగంలో చేరాడు అక్కడ భాషాశాస్త్రం, సంస్కృత భాషపై ఇవాన్ మినయేవ్ ఉపన్యాసాలకు ఆయన హాజరయ్యాడు. మినయేవ్ భారత బర్మాదేశాలకు యాత్రకు వెళ్ళిన సమయంలో సెర్జీ ఓల్డెన్‌బర్గ్‌వద్ద అధ్యయనం సాగించాడు. ఈ ఇద్దరు మహాశాస్త్ర వేత్తల ప్రభావం ఫలితంగా బౌద్ధ

తత్వశాస్త్ర అధ్యయనానికి తన జీవితం అంకితం చేసుకోవాలని ఆయన నిర్ణయిం చుకొన్నాడు భారతీయ సంస్కృతి మహోన్నత విజయాలసారమే ఈ బౌద్ధ తత్వ శాస్త్రమని ఆయనభావించాడు

బౌద్ధమతం గురించి ఇంకా అదనంగా అధ్యయనం సాగించడానికి 1910 లో ఆయన భారతదేశం వెళ్ళారు ఈ యాత్రా కాలంలో ఆయన బొంబాయి, కలకత్తా, వారణాసి తదితర ప్రాంతాలలో పర్యటించారు ఈ పర్యటన ఆయనకు అత్యంత ఆసక్తి దాయకమైంది తన ఈ పర్యటనను గురించి గాఢమైన సంతృప్తితో ఆయన ఎల్లప్పుడూ స్ఫురణకు తెచ్చుకుంటుంటారు బౌద్ధ ప్రాచీన పత్రాలు, ప్రాచీన భారతీయ వ్రాత ప్రతుల అధ్యయనం ఆయన ప్రధాన అభిరుచి ఉన్నత విద్యా వంతుడైన ఒక పండితునివద్ద తత్వశాస్త్రాన్ని అధ్యయనంచేస్తూ ఆయన వారణాసిలో అనేక మాసాలు గడిపారు

బౌద్ధమతం, భారతీయ తర్కశాస్త్రంపై షెచర్ బాట్స్కోయ్ తొలిసారిగా వ్రాసిన చిన్న పుస్తకం వెన్వెంటనే ప్రపంచ దృష్టి నాకర్షించింది భారతీయ తత్వ శాస్త్రానికి గ్రీకు తత్వశాస్త్రం ప్రాతిపదిక అనే కొంతమంది యూరోపియన్ ప్రాచ్య భాషా పండితుల వాదనలను ఆయన తన ఈ పుస్తకంలో వ్యతిరేకించారు "భారతీయ తత్వ, తర్క శాస్త్రాలు మరిదేనితో నిమిత్తంలేకుండా పూర్తిగా భారతీయ గడ్డపైనే అభివృద్ధిచెందాయి, అవి భారతీయ మేధాసంపత్తి స్వతంత్ర కృషిఫలితం" అని నిర్ధారించడానికి ఆయన ప్రయత్నించారు

"మహాయాన బౌద్ధుల బోధనల ప్రకారం జ్ఞాన సిద్ధాంతం, తర్కశాస్త్రం" అనే తన గ్రంథం ప్రథమభాగాన్ని షెచర్‌బాట్స్కోయ్ ఒక సంవత్సరం తర్వాత ప్రకటించారు బౌద్ధ తర్కశాస్త్రం, సిద్ధాంతం, చరిత్రక్రమాన్ని వివరించే ఈ గ్రంథం 'రెండవభాగం 1909 లో వెలుగులోకి వచ్చింది మహాయాన బౌద్ధ మతం, తర్కశాస్త్రంపై షెచర్ బోట్స్కోయ్ రచించిన ఈ తొలి ఉద్గ్రంథం ప్రపంచ వ్యాపితంగా గుర్తింపు పొందింది జర్మన్, ఫ్రెంచిభాషలలోకి అనువదించ బడింది

అకడమీషియన్ షెచర్ బాట్స్కోయ్ రచించిన ప్రధాన గ్రంథాలు బౌద్ధ తత్వశాస్త్రానికి సంబంధించి మహాకావ్యాలుగా పరిగణించబడినాయి ఈ గ్రంథా లన్నీ అక్టోబరు విప్లవానంతరం రచించినవే "బౌద్ధమత మౌలికభావన — ధర్మ

పదంయొక్క అర్థం" (1924), "బౌద్ధమత నిర్వాణంయొక్క భావన" నాగార్జునుడు రచించిన సాపేక్ష గ్రంథంలోని మొదటి అధ్యాయం. వాటికి చంద్రకీర్తి రచించిన వ్యాఖ్యానాల తర్జుమాలు ఆయన వ్రాసిన మహాగ్రంథాలలో ఉన్నాయి

అయితే బౌద్ధ తర్కశాస్త్రానికి సంబంధించి 1930 1932 లో ప్రచురించిన రెండు సంపుటాలు షెచర్ బోట్స్కోయ్ రచనలలో అత్యంత ప్రధానమైనవీ, కీలకమైనవి ఈ గ్రంథంలో ఆయన అపారమైన సమాచారాన్ని ఉపయోగించడం పట్లా దీనిని అత్యంత నైపుణ్యంతో సంగ్రంథించడం పట్లా పండితులు ఈ రచనను ప్రశంసించారు ఈ తర్కంలో ఆయన దాదాపు 50 సంస్కృత టిబెట్టు బౌద్ధ గ్రంథాలను ఉదాహరించారు ఈ అపారమైన, విలువైన సమాచారం, పశ్చిమ యూరప్, భారత్, జపాన్, రష్యన్ పండితుల పరిశోధనా ప్రాతిపదికపైనా బౌద్ధ తర్కం "భారతీయ తత్వశాస్త్రంయొక్క శతాబ్దాల అభివృద్ధి క్రమంలో అత్యున్నత శిఖర"మని, ఇది గ్రీకుతత్వ శాస్త్రంతో నిమిత్తం లేని స్వతంత్రమైనదనీ, పూర్తిగా మూలగ్రంథమనీ షెచర్ బొట్స్కోయ్ రుజువుచేశారు ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త డి ఎన్ శాస్త్రి ఈ గ్రంథాన్ని గురించి మాట్లాడుతూ "బౌద్ధతర్కం" చిరస్మరణీయమైన రచన ఇది దిగ్నాగ తత్వశాస్త్ర రీతికి సంబంధించిన నిక్షిప్త విధులను వెల్లడించడమేగాదు ఉద్యోతకర వాచస్పతిమిశ్ర, జయంత శ్రీధర ఉదయన వదితరులు రచించిన మూల గ్రంథాలను విమర్శనాత్మక దృష్టితో పరిశోధించింది అనిఅన్నారు బౌద్ధ తత్వశాస్త్రసారాన్ని షెచర్ బాట్స్కోయ్ అవగాహన చేసుకున్నంత గాఢంగా ఏ ఇతర శాస్త్రవేత్తా అవగాహన చేసుకొనియుండరు ఫైయోదర్ షెచర్ బాట్స్కోయ్ పవిత్ర స్మృతిని భారతీయ ప్రజానీకం ఎన్నటికీ విస్మరించదు. భారతీయ తత్వశాస్త్రభావన అభివృద్ధికి ఇంతటి అమూల్యమైన సేవచేసిన ఆ వ్యక్తిని గన్న అతని మాతృదేశానికి అత్యంత కృతజ్ఞులుగా ఉంటారు అని కూడా డాక్టర్ శాస్త్రి అన్నారు భారతీయ బౌద్ధ శాస్త్రంపై సర్వ ప్రపంచమూ గుర్తించిన నిష్ణాతుడైన పండితుడని షెచర్ బాట్స్కోయ్‌ని గురించి జవహర్లాల్ నెహ్రూతన 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' అన్న గ్రంథంలో వ్రాశారు.

షెచర్ బాట్స్కోయ్ తన జీవితాన్ని బౌద్ధ తత్వశాస్త్ర అధ్యయనంలోనే గడిపినప్పటికీ, ఆయనకు చరిత్ర సాహిత్యంలోసైతం ఆసక్తివుంది "పదిమంది రాకుమారుల సాహసాలు," "పంచతంత్రం" అన్నగ్రంథాలను సంస్కృతంనుండి

ఆయన తర్జుమా చేశారు 5 సంవత్సరాలపాటు (1931 నుండి 34 వరకూ, 1938లో) అర్థశాస్త్రాన్ని రష్యన్ భాషలోకి తర్జుమాచేసే కార్యక్రమంలో నిమగ్నమైన సోవియట్ యువ పరిశోధకుల బృందానికి ఆయన దర్శకత్వం వహించారు

ఆయన రచన లన్నిటిలో ప్రాచ్యప్రజలపట్లా, శతాబ్దాల ప్రాచీనమైన వారి సంస్కృతిపట్లా మహత్తరమైన ఆయనప్రేమ పరివ్యాప్తమైవుంది షెచర్ బాట్స్కీయ్ పూర్తిగా విజ్ఞాన శాస్త్రానికే అంకితమై తనజీవిత లక్ష్యాన్ని దానిలో సందర్శించారు

షెచర్‌బాట్స్కీయ్ విజ్ఞాన ఖని అయిన ఉత్తమ ఉపాధ్యాయుడు ఆయన ప్రాచ్యభాషా పండిత మండలి మొత్తానికి శిక్షణ యిచ్చారు ఈ పండితులు ఆయనప్రారంభించిన ప్రాచీన ప్రాచ్యతత్వశాస్త్ర అధ్యయాన్ని కొనసాగించడమే గాదు, ఒక పారశాలను సైతం సృష్టించారు అది ప్రస్తుతం ప్రపంచ వ్యాపిత బౌద్ధాన్ని అధ్యయనం చేయడంలో ప్రముఖపాత్ర వహిస్తున్నది

ఫెడయేవ్ షెచర్‌బాట్స్కీయ్ మహత్తర సేవలకు గుర్తింపుగా ఆయన లండన్‌లోని రాయల్ ఆసియన్ సొసైటీ గౌరవ సభ్యునిగాను, బెర్లిన్‌లోని ప్రాచ్య భాషాధ్యయన సంస్థకు, పారిస్‌లోని ఆసియన్ సొసైటీకి అనేక ఇతర దేశాలలోని అసంఖ్యాక ఇత ప్రాచ్యభాషా అధ్యయన సంస్థలకూ గౌరవ సభ్యుడుగా ఎన్నికైనారు గొట్టిన్‌జెన్ అకాడమీ కరెస్పాండింగ్ సభ్యునిగా సైతం ఎన్నికయ్యారు ఆయన పేరునూ, ఆయన కృషినీ ప్రస్తావించని బౌద్ధ చరిత్రకు సంబంధించిన ఆధునిక గ్రంథమేదీలేదు

షెచర్ బాట్స్కీయ్ 1944 లో మరణించాడు

ప్రపంచంలోని అత్యంత ప్రముఖ బౌద్ధ పండితులలో ఒకరైన యూరీరోరిక్ పేరు ప్రస్తావించకపోతే ఈ పర్యాలోకన పూర్తిగాదు

యూరీరోరిక్ రష్యాలో ఉత్తమ విద్యనుపొందారు లండన్ పారిస్, అమెరికాలలో దానిని తీర్చిదిద్దుకున్నారు మంగోలియా, చైనా, టిబెట్, సింహళం, నేపాల్, బర్మా భారత దేశాలను పర్యటించడంలోనే ఆయన అనేక సంవత్సరాలు గడిపారు అక్కడ పవిత్ర బౌద్ధక్షేత్రాలను సందర్శించారు ఆయన రచించిన అసంఖ్యాక గ్రంథాల విజయాలు వాటి శాస్త్రీయ విలువలు, ఆయన మహత్తరమైన పాండిత్యం, అపారమైన ఆయన వ్యక్తిగత విలువలపై ఆధారపడి వున్నాయి

ఆరు ప్రాచ్యభాషలు, నాలుగు యూరోపియన్ భాషల్లో పూర్తిగానిష్ణాతుడై నందున, బౌద్ధమతానికి సంబంధించిన చరిత్ర, తత్వశాస్త్రం, తర్కశాస్త్రం మానవ ధర్మశాస్త్రం, సాహిత్యం కళలకు సంబంధించిన విజ్ఞాన సర్వస్వాన్నంతా అపోశన పట్టడంవల్లా ఆయన తన విద్యార్థుల్లో బౌద్ధమతంపట్ల గాఢమైన ఆసక్తిని రేకెత్తించ గలిగారు ఆయన సూచన మేరకు, ఆయన నేతృత్వం క్రిందనే ఒక బృందం సింహళం ఆగ్నేయాసియా దేశాలలో బౌద్ధమత వ్యాప్తి గురించి అధ్యయనం చేశారు దక్షిణ భారతదేశంలో బౌద్ధమతం గురించిన ప్రాచీన చిహ్నాలను పత్రాలను, నాగార్జున తత్వశాస్త్రానికి సంబంధించిన గతి తార్కిక సూత్రాలను, ఆర్యశూరుని సృజనాత్మక కవితనూ పరిశోధించారు పాళీ భాషనుండి రష్యన్ భాషలోకి "ధమ్మ పద" తర్జుమా సోవియట్ యూనియన్‌లో ప్రచురణను సైతం ఆయన పర్య వేక్షించారు

1960 లో రోరిక్ ఆకస్మిక మృతి అపారనష్టం కల్గించింది ఆసియా ప్రజల ఇన్‌స్టిట్యూట్‌లో ఒక పరిశోధనాశాల నిర్మింపబడింది. రోరిక్ స్మృతి చిహ్నంగా దానికి ఆయన పేరుపెట్టారు ఆయన గ్రంథాలయాన్ని ఆ పరిశోధనాగారంలోకి తరలించారు ఆయన ప్రారంభించిన కృషిని ఇక్కడ అసంఖ్యాకులైన ఆయన విద్యార్థులు కొనసాగిస్తున్నారు

మా దేశంలోని కొన్ని ఇతర సంస్థలు సైతం బౌద్ధమతాన్ని గురించి జయ ప్రదమైన పరిశోధన కొనసాగిస్తున్నాయి సోవియట్ విజ్ఞాన పరిషత్తులోని ఆసియా ప్రజల సంస్థకు చెందిన వ్రాతప్రతుల విభాగం, ఉలాన్ - ఉదేలోని బుర్యాత్ కాంప్లెక్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఇందులో ఉన్నాయి

బుర్యాత్ పండితులు బౌద్ధమతానికి సంబంధించిన మత తాత్విక సారస్వతాన్ని అధ్యయనం స్తున్నారు ఈ సంస్థకు సంబంధించిన వ్రాతప్రతుల విభాగం ప్రపంచం మొత్తంలో అతి విలువైన సమాచార గ్రంథాలను సేకరించింది టిబెటన్, మంగో లియన్, బుర్యాత్ భాషలలో బౌద్ధ మత గ్రంథాలకు సంబంధించిన దాదాపు 80 వేల వ్రాత ప్రతులు దారు ఫలకాలు ఈ విభాగంలో వున్నాయి.

వీటిలో మంగోలియా, టిబెట్టు బౌద్ధ రచయితల గ్రంథాలు, తత్వ శాస్త్రానికి సంబంధించిన పాఠ్యగ్రంధాలూ వున్నాయి ప్రస్తుతం బుర్యాత్ ఇన్‌స్టి

ట్యూట్‌లో గల వ్రాతప్రతుల కేటలాగ్ తయారవుతూంది వీటిలో ఎక్కువ భాగం సంస్కృతము నుండి అనువాదాలు మంగోలియా భాషలో గల బౌద్ధ మత గ్రంధం గాంజూర్, దాంజూర్‌కు సంబంధించిన 225 సంపుటాలు వాటికి అనువాదాలతోసహా ఇక్కడ భద్రపరచబడి వున్నాయి ప్రతి విజ్ఞాన రంగంలోనూ విఖ్యాతులైన భారతీయ బౌద్ధులందరి కృతులు ఈ గ్రంధాలలో వున్నాయని విశ్వసింప బడుతున్నది దాంజూర్ అందమైన చిత్రాలతో కూడిన వ్రాతప్రతి నాగార్జున, వసుబంధు దిఙ్నగ, కాళిదాస తదితరుల కృతులు సైతం ఈవ్రాతప్రతిలో వున్నాయి

ప్రఖ్యాత చరిత్రకారుడు జార్జిరుమియాంత్సేవ్ ఈ వ్రాతప్రతుల విభాగానికి అధిపతిగా వున్నారు టిబెటన్ భాషలో ప్రముఖ సోవియట్ నిపుణుడు, ప్రఖ్యాత భాషాశాస్త్రవేత్త బాదియా దందరోన్ సైతం ఇక్కడ పనిచేస్తున్నారు బోరిస్ సెమిచేవ్‌తో కలిసి ఆయన, ఇటీవలనే ప్రచురింపబడిన టిబెటన్-రష్యన్ నిఘంటువునుకూర్చారు టిబెట్టు భాషలో రచించిన బౌద్ధ వ్రాతప్రతులకు సంబంధించిన అనేక రహస్యాలను తెలుసుకొనడాన్ని ఇదిసాధ్యం చేసింది.

బోరిస్‌సెమిచేవ్‌కు టిబెట్‌భాషతోపాటు సంస్కృతం పాలీభాషల్లో కూడా ఉత్తమమైన పరిజ్ఞానం వుంది అర్ధశాస్త్రాన్ని ఆయన రష్యన్ భాషలోకి అనువదించారు ఈ బృందంలో అనేకమంది యువపరిశోధకులు సైతం వున్నారు బౌద్ధ వ్రాతప్రతులలో కనుపించిన వివిధ సూక్తులను, సామెతలను జానపదకధలను పౌరాణిక గీతాలను, బుర్యాత్‌లు సంస్కృత సాహిత్యాన్నుండి అరువు తెచ్చుకొన్న పదజాలాన్ని వారు అధ్యయనం చేస్తున్నారు ఈ ఇన్‌స్టిట్యూట్‌ను సందర్శించిన సందర్భంలో నేను "ధమ్మపద" ప్రతిని చూశాను అది ఈ శతాబ్దారంభంలో ప్రచురించబడింది దీనిని టిబెట్టుభాష నుండి బుర్యాత్ పండితుడు ఓఖరోవ్ అనువాదం చేశారు పంచతంత్రకధల అనువాదాల వ్రాతప్రతులు, ఆర్యసూరుడు రచించిన కథా మంజరినుండి, నాగార్జునుడు రచించిన గ్రంధం (Drops of Rashiyana) నుండి కొన్ని తర్జుమాల ప్రతులు సైతం ఇక్కడ వున్నాయి ఇవన్నీకూడా చక్కని బుర్యాకియన్ భాషలో రచించబడి వున్నాయి వీటిని ఉత్తమమైన అనువాదాలుగా శాస్త్రవేత్తలు అంగీకరించారు.

ఉలాన్-ఉదీలోని ప్రాచ్యభాషా పండితులు బౌద్ధమత తత్వశాస్త్రాన్ని, చరిత్రను అధ్యయనం చేస్తున్నారు సమకాలీన బౌద్ధమతం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారు.

ఈ సంస్థలోనివారు స్థానికంగా లభ్యమైన సమాచారం ఆధారంగా ఆధునిక బౌద్ధ మతంపై ఒక వ్యాస సంకలనాన్ని రూపొందించారు మధ్యఆసియాలో బౌద్ధమత వ్యాప్తిగురించి రచించిన గ్రంధాలను బుర్యాత్ పండితులు రచించిన బౌద్ధతత్వశాస్త్ర గ్రంధాలపై పరిశోధనా గ్రంధాలను ప్రస్తుతం అచ్చుకు సిద్ధంచేస్తున్నారు

మంగోలియన్ భాషలోని వ్రాతప్రతులు అత్యంత ఆసక్తిదాయకమైనవి భారతీయ ప్రాచ్యభాషా పండితుడు తారానాధ్ కలం నుండి వెలువడిన ఒక గ్రంధం సైతం ఈ మంగోలియన్ భాషా వ్రాతప్రతుల్లోవుంది తన మాతృమూర్తిని రక్షించు కొనడానికి నరకానికి సాగించిన యాత్రను అభివర్ణిస్తూ ఆయన వ్రాసిన వ్యాసానికి ఇది అధికారయుతమైన అనువాదం. కాళిదాసుని మేఘదూతకు మంగోలియా భాషలోని తర్జుమా ప్రతిసైతం ఈ ఇన్‌స్టిట్యూట్‌లో వుంది

ఇటీవలనే "ది సోర్స్ ఆఫ్ సేజెస్" అనేపేరుతో బౌద్ధపారిభాషిక నిఘంటువు. ఆర్‌ఫూబియేవ్, బి దందరోన్ అనువాదంతో వెలువడింది. టిబెట్టు భాషలోని దాంజూర్ గ్రంథాన్ని మంగోలియా భాషలోకి అనువాదం చేసే దృష్టితో ఉన్నత విద్యావంతులైన 40 మంది లామాల బోర్డు 18 వ శతాబ్ది మధ్యభాగంలో ఈ నిఘంటువును కూర్చింది గతంలో ఈ నిఘంటువు అత్యంత ప్రజాదరం పొందింది అమూల్యమైన రిఫరెన్సు గ్రంథంగా ఉపకరించింది "దిసోర్స్ ఆఫ్‌ది సేజెస్" గ్రంధం ప్రపంచ పరివ్యాపితంగా పండితుల దృష్టిని ఎన్నడో ఆకర్షించింది దానిప్రచురణ బౌద్ధమత అధ్యయనంలో ప్రధానమైన సంఘటన అని చెప్పడం నిస్సందేహం

లెనిన్‌గ్రాడ్ ప్రాచ్యభాష పండితులు బౌద్ధమత అధ్యయనాలను గణనీయంగా చేపట్టారు వీరిలో అత్యంత ప్రముఖుడు ప్రొఫెసర్ బోరిస్ పాంక్రటోవ్ – చైనా టిబెట్టు, మంగోలియా తదితర అనేక భాషలలో ఆయనకుగల విశిష్టమైన పరిజ్ఞానం ఆయనను వివిధ దేశాలలో బౌద్ధమతానికి సంబంధించి సాటిలేని ప్రవీణుణ్ణి చేసింది లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయంలోని అధ్యాపకుడు బోరిస్‌కుజ్నెట్సోవ్ భారతఐతిహాసకులు ఎడ్వర్డు టెంకిన్, మరియూ వొరొబొయేవా – డి – శ్యాటోవస్కయా, లియోనిద్ మెన్షికోవ్ ఇతర ప్రవీణుల్లో వున్నారు 18 వ శతాబ్దంలో సేకరించబడిన వ్రాతప్రతుల, దారు ఫలకాల అపూర్వ సంచయాన్ని — పరిశోధించడంలో

లెనిన్‌గ్రాడ్ పరిశోధకులు ప్రధానంగా కేంద్రీకరించారు ప్రస్తుతం ఈ వ్రాత ప్రతులు సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు ఆసియా ప్రజల ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన వ్రాతప్రతుల విభాగంలో భద్రపరచబడి వున్నాయి దన్‌హువాన్ సంపుటి అని వ్యవహరించబడుతున్న దానిని సెర్జీఓల్డెన్‌బర్గ్, తదితర రష్యన్ శాస్త్రవేత్తలు యాత్రీకులు రష్యాకు గొనివచ్చారు ఇది చైనీయ బౌద్ధమత వ్రాతప్రతులకు సంబంధించిన అత్యంత విలువైన సంపుటిగా పరిగణింపబడుతున్నది వీటిలోతాజా సంకలనం 11వశతాబ్ది ప్రారంభానికిచెందింది వీటిని సంస్కృతం నుండి అనువాదాలు, చైనీయ స్వతంత్ర గ్రంథాలు అని రెండు గ్రూపులుగా విభజింపవచ్చు ఈ తర్జుమాలలోనూ గ్రంధాలలోనూ, పోయినవని భావి చబడినవి తిరిగి కనుగొనబడ్డాయి.

మాస్కోలో, సోవియట్ విజ్ఞాన పరిషత్తుకు సంబంధించిన ఆసియా ప్రజల ఇన్‌స్టిట్యూట్‌లో సాంఖ్యదెలైకోవ్, ఓక్త్యాబ్రినా ఓల్కోవా, గ్రిగరీబొన్‌గార్డ్ లెవిన్, యెలెనాసెమికా, మాస్కో విద్యాబోధనా కేంద్రం ప్రొఫెసరు అలెగ్సీ కొచెటోవ్ తదితరులు బౌద్ధ మతాన్ని అధ్యయనం చేస్తున్నారు

బౌద్ధమత అధ్యయనంలో ప్రస్తుత సోవియట్ ఫణితి తన పూర్వీకుల సాంప్రదాయాలను జయప్రదంగా నిలుపుతున్నది నావుకా (విజ్ఞానశాస్త్ర) పబ్లిషింగ్‌హౌస్ ఇటీవలనే ధమ్మపద సంపుటికి సంబంధించిన తర్జుమాను ప్రచురించింది బౌద్ధమతానికి సంబంధించిన ఈ చారిత్రక గ్రంథాన్ని విక్టర్ తోపొరోవ్ అనువదించారు భారతీయ కవి ఆర్యశూరుడు రచించిన జాతకమాలకు కీ॥ శే॥ అకడమీషియన్ అలెగ్జీ బారాన్నికోవ్, ఓక్త్యాబ్రినా వోల్కోవాల సమిష్టి తర్జుమాను ప్రచురించింది అలానే టిబెట్టు చా్రిత్రాత్మక సాహిత్యం అన్న పేరుతో అలెగ్జాండర్ వోస్త్రికోవ్ రచించిన గ్రంధాన్ని ప్రచురించింది ఔత్తరాహికబౌద్ధమతానికి సంబంధించి, అత్యంత వ్యాప్తిలోవున్న సాహిత్యగ్రంధాలలో ఒకటైన 'అశోక్-అవధానమాల"నుండి కుణాల ఐతిహ్యాన్ని గ్రిగొరి బొనగార్డ్-లెవిన్, ఓక్త్యాబ్రినా వోల్కోవా ప్రచురించారు సింహళ శాసనాలను ఆధారం చేసుకొని సింహళంలోని ప్రాచీన బౌద్ధారామాల యాజమాన్య వ్యవస్థకు సంబంధించి ఆసక్తి దాయకమైన ఒక గ్రంథాన్ని చరిత్ర పండితులు యెలెనా సెమెకా ప్రచురించారు

"బౌద్ధ మతం" పేరుతో అలెగ్జీ కొచెటోవ్ ఇటీవలనే ఒక గ్రంధం ప్రచు

రించాడు ఇది ఈ నాడు ఆధునిక బౌద్ధం పాత్రను గురించి వివరించే బృహత్ గ్రంథం ఈ గ్రంథం పండితులలోనూ, సాధారణ పాఠకులలోనూ అత్యంత కుతూహలం రేకెత్తించింది

జవహర్లాల్ నెహ్రూ, సర్వేపల్లి రాధాకృష్ణన్, ఎస్ చటర్జీ డి దత్, యం రాయ్ యం సింగ్ ఎ బెనర్జీ తదితర భారతీయ గ్రంథకర్తలు రచించిన చరిత్ర తత్వశాస్త్రానికి సంబంధించిన గ్రంథాలు, బౌద్ధమతాన్ని గురించి ప్రజానీకానికి ఎరిగించడంలో ప్రముఖపాత్ర వహించాయి.

ఖోరెమ్ ప్యాన్‌జెంట్, చుయ్‌లోయ, టెర్మెజ్‌లో గాంధారీశిల్పరీతిలోని బౌద్ధ శిల్పాలను కనుగొన్న ఎస్ తోల్‌స్తోవ్ ఎ యాకూబోవస్కీ ఎ బెర్నాస్తమ్, యం గ్ర్యాజ్నోవ్, ఎ బెలెనిత్స్కీ తదితర ప్రముఖ సోవియట్ పురాతత్వ శాస్త్రవేత్తల కృషి ప్రపంచ ప్రశంస ను చూరగొన్నది

ఒక్కమాటలో చెప్పాలంటే బౌద్ధతత్వశాస్త్ర అధ్యయనంలో రష్యన్ సోవియట్ ప్రాచ్యభాషా పండితులు సాధించిన విజయాలు ప్రపంచంలో దేనికైనా సాటి రాగలవని ఎవరైనా సులభంగా చెప్పవచ్చు సంపన్నమైన బౌద్ధమత సాంస్కృతిక వారసత్వాన్ని సోవియట్ శాస్త్రవేత్తలు అత్యంత భద్రంగా వుంచుతారు బౌద్ధ రచనలకు సంబంధించిన అనువాదాలు, పరిశోధనలు ప్రాచ్యదేశాలకు సంబంధించిన అమూల్యమైన చరిత్రను, సంస్కృతిని వెల్లడించడానికి తోడ్పడినాయి.

# సోవియట్ బుర్యాతియా కథ

అటానమస్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్ బుర్యాతియా తూర్పు సైబీరియాకు దక్షిణంగా, బైకాల్ సరస్సుకు ఆగ్నేయంగా వుంది విస్తృతమైన లోయలు, హిమాచ్ఛాదిత పర్వత శ్రేణులు, దట్టమైన కీకారణ్యాలు, అపారమైన సహజ సంపదలతో విలసిల్లే భూమి ఈ రిపబ్లిక్ విస్తీర్ణం 351 4 వేల చదరపు కిలోమీటర్లు అంటే దాదాపు జపాన్ భూభాగమంత పెద్దది జనాభా దాదాపు 7 లక్షల మంది

గుర్తు తెలియని ప్రాచీన కాలంనుండీ ఈ సంపన్నమైన, కఠినమైన పీర భూమి బుర్యాత్‌లకూ పశువుల కాపరులైన సంచార జాతులకూ ఆవాసంగా ఉండేది వారు మంచుకు తట్టుకొని నిలబడే గుడారాలలో నివసించేవారు తమ పశువుల మందలను ఒక చోటనుండి మరొక చోటకి—వసంతరుతువు–వేసవిలోని పచ్చిక బయళ్ళనుండి శిశిరఋతువు, చలికాలంలోని పచ్చికబయళ్ళకు తోలుకెళుతూ కాలంగడుపు తుండేవారు కొన్నిసమయాల్లో ఈ విధంగాపచ్చిక బయళ్ళను మార్చేటప్పుడు పశువుల కాపరులు స్టెప్పీలలో త్రోవలో ఒక్క జీవమున్న ప్రాణి అయినా కనుపించకుండానే వందలాది కిలోమీటర్ల దూరం నడిచిపోయే వారు తమ పశువులను వన్యమృగాల నుండి తీవ్రమైన గాలులనుండీ చలిబారి నుండీ సంరక్షించుకునే నిమిత్తం ప్రతి నిత్యమూ వారు గుడారాలు వేసుకుంటూ, తిరిగి లాగివేసుకుంటూ, గుర్రాలపై ఎత్తుకుంటూ దించుకుంటూ వుండవలసి వచ్చేది శీతాకాలంలో పచ్చిక బయళ్ళన్నీ దట్టమైన మంచుతో కప్పబడి వున్నప్పుడూ వేసవి, వర్షాభావ సమయాల్లో పచ్చిక బయలంతా బూడిదరంగు ఎడారిగా మారినప్పుడు ప్రత్యేకించి దుర్భరంగా వుండేది

అయితే బుర్యాత్ల జీవనం ఇంత దుర్భరం కావడానికి కేవలం, తీవ్రమైన వాతావరణం, నైసర్గిక పరిస్థితులే కారణంకాదు ఫ్యూడల్ ప్రభువులు, తెగల పెద్దలూ, వ్యాపారులు, జారిస్టు అధికారులు వారిని కొల్లగొట్టారు అణచివేశారు

బుర్యాత్లను దారిద్ర్యం ఉయ్యాలతొట్టినుంచి, గోరివరకూ, ఒక తరాన్నుంచి మరొక తరాన్ని వెన్నంటి వుండేది బుర్యాత్ సెటిల్మెంట్లలోని వయో వృద్ధులకు ఇప్పటికీ ఆ దుర్భరమైన గడ్డుకాలం గుర్తువుంది "గతమంతా రాత్రి లాంటి కారు చీకటి మేము పుట్టిపెరిగిన మా స్వంత స్టెప్పీల్లోనే విదేశీయుల్లా జీవించాము ధని కులకోసం దివా రాత్రులూ శ్రమించాము" అని వారు చెపుతారు

సోవియట్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే బుర్యాతియాలో జీవన విధానం మారింది ఈ రిపబ్లిక్లో వ్యవసాయ సంస్కరణలు అమలుజరిగాయి, తత్ఫలితంగా లక్షలాది ఎకరాల సుసంపన్నమైన, సాగుకు లాయకైన భూములు, మైదానాలు పచ్చిక బయళ్ళు జాతీయంచేయబడి శ్రామిక రైతాంగానికి ఉచితంగా యివ్వబడినాయి పూర్వపు సంచార తెగల శిబిరాల స్థానంలో సమష్టి వ్యవసాయ క్షేత్రాలకూ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలకూ అనుసంధింపబడిన సౌకర్యవంతమైన నూతన సెటిల్మెంట్లు ఆవిర్భవించాయి బుర్యాత్ ప్రజ స్థిరజీవితం గడప నారంభించారు

పారిశ్రామికాభివృద్ధి ఇంకా అత్యంత దృశ్యమానమైంది విప్లవానికిపూర్వం కొద్ది చిన్న పరిశ్రమలలో 15 వందలమంది కార్మికులు మాత్రమే పనిచేస్తుండేవారు ఒక పావుశతాబ్దానికి పూర్వం బుర్యాతియాలో తొలి పారిశ్రామిక సంస్థ ఉలాన్ ఉదీలోకోమోటివ్ రిపెయిర్ వర్క్స్ నగరశివార్లలోని దట్టమైన పైన్చెట్లతోపులో నిర్మితమైంది తదనంతర సంవత్సరాల్లో అనేక ఇతర భారీ పారిశ్రామికసంస్థలు నిర్మించబడినాయి

ప్రస్తుతం బుర్యాతియాలో బొగ్గుపరిశ్రమ అత్యున్నతంగా అభివృద్ధిచెందింది గుసినూజెర్స్క్ బొగ్గుగనులు రిపబ్లిక్ కంతటికీ ఇంధనాన్ని సమకూర్చుతాయి ఉలాన్ ఉదీలోని యాంత్రిక గ్లాసుఫ్యాక్టరి ఉత్పత్తి ఒక్క సోవియట్ యూనియన్ లోనేగాక చైనా కొరియా మంగోలియాలలో సైతం విదితమే క్యాకాలోని ఉన్నిమిలులు ఉన్ని సరఫరాకు ఆ రిపబ్లిక్లోని సమష్టి క్షేత్రాలమీద, వ్యవసాయ క్షేత్రాల మీదనే ఆధారపడివున్నాయి

విద్యుత్ కేంద్రాల సంఖ్య తీవ్రగతిని పెరుగుతున్నది రసాయనిక పరిశ్రమ అత్యంత ఉన్నత వేగంతో అభివృద్ధి పొందుతూవుంది భవన నిర్మాణపరికరాల పరిశ్రమలు, యంత్రనిర్మాణ కర్మాగారాలు, ఆహారపదార్థాల పరిశ్రమలు అత్యంత ఆధునికమైన యంత్రసామగ్రితో సమకూర్చబడి వున్నాయి అత్యున్నతంగా అభివృద్ధి చెందిన కలప పరిశ్రమ, బంగారం, మోలిబ్డినం టంగ్‌స్టీన్ ఇదితర ఖనిజపరిశ్రమలు బుర్యాతియాను, రష్యన్ సమాఖ్యలోని అభివృద్ధి చెందిన రిపబ్లిక్‌ల సరసన చేర్చాయి

సోవియట్ బుర్యాతియాకు ఉచిత వైద్యసర్వీసువుంది దానిలో 10 వేల మంది మెడికల్ వర్కర్లు పనిచేస్తున్నారు ప్రతిచిన్న సెటిల్మెంటూ, గ్రామానికీ దానిస్వంత ఆస్పత్రివుంది ఉలాన్ - ఉదీలో ఇటీవలనే ఒక భారీఆస్పత్రి నిర్మించబడింది

రెండంతస్తులు నాలుగంతస్తుల భవనాలుగల ఈ ఆస్పత్రిలో వైద్య శస్త్ర చికిత్స, నాడీశాస్త్ర చికిత్స కంటివైద్యం ఫిజికో థెరపీ విభాగాలున్నాయి జబ్బుపడిన ప్రజలనుచూసి చికిత్స జరిపేందుకు ఇక్కడనుండి డాక్టర్లు రోజులో ఏ గంటలోనైనా విమానాలు లేదా హెలికాప్టర్లపై మారుమూల ప్రదేశాలకు సైతం వెళతారు

విద్యారంగంలో చాలా ఎక్కువ కృషి జరిగింది పూర్వం పూర్తిగా నిరక్షరాస్యతకునిలయమైన బుర్యాతియాలో ప్రస్తుతంఠిసంవత్సరాల నిర్బంధ విద్యతోపాటు, తన స్వంత సాంకేతిక కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలూ వున్నాయి ప్రస్తుతం 19 వేల మందికి పైగా, హయ్యర్, సెకండరీ విద్యకు సంబంధించిన ప్రవీణులు బుర్యాతియాలో పని చేస్తున్నారు వీరిలో శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, వ్యవసాయ నిపుణులు, నటులు, సాంస్కృతిక కార్మికులూ వున్నారు ఒక్క అక్షరాస్యుడు కూడా లేని ఇక్కడ కేవలం 40 సంవత్సరాలక్రితమే సెటిల్‌మెంట్లు నెలకొన్నప్పటికీ నేడు ప్రతి సమష్టి వ్యవసాయక్షేత్రంలోనూ ఉన్నత విద్యావంతులైన నిపుణులు వున్నారు

సోవియట్ ప్రభుత్వం నెలకొన్న వెంటనే బుర్యాతియాలో ఒక సైంటిఫిక్ కమిటీ ఏర్పాటు చేయబడింది. కొంతకాలం పిమ్మట దానిని సంస్కృతీ సంస్థగా పునర్వ్యవస్థీకరించారు. పిమ్మట చరిత్ర, భాషాశాస్త్ర ఇన్‌స్టిట్యూట్‌గా మార్చారు రిపబ్లిక్‌కు అవసరమైన వ్యక్తులకు శిక్షణ ఇవ్వడం ఈ ఇన్‌స్టిట్యూట్ కర్తవ్యం

బుర్యాత్ బృహత్ పరిశోధనా సంస్థను నెలకొల్పాలని 1958 లో సోవియట్ యూనియన్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు సైబీరియా శాఖా నిర్ణయించాయి ప్రతిభావంతులైన బుర్యాతియా యువకులను మాస్కో, లెనిన్‌గ్రాడ్, నొవోసిబిర్స్క్, ఇర్కుట్స్ తదితర సోవియట్ నగరాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు పంపడానికి సోవియట్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తు బుర్యాతియాకు అవకాశం యిచ్చింది బుర్యాతియా ప్రభుత్వం తన ఇన్‌స్టిట్యూట్ నిమిత్తం ఒక నూతన ప్రయోగశాలను నిర్మించింది కాగా సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు దానికి మొదటి కొద్ది సంవత్సరాలూ పది లక్షల రూబుళ్ళ వార్షిక సబ్సిడీని మంజూరు చేసింది మాస్కో రీసెర్చి ఇన్‌స్టిట్యూషన్లకుమల్లేనే ఈ ఇన్‌స్టిట్యూట్ కూడా సోవియట్ విదేశీ పరికరాలతో అలరారుతూవుంది అక్కడ పరమాణు పదార్థ విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన ఒక ప్రయోగశాల వుంది ఇది పదార్థ భౌతిక శాస్త్రంలో పరిశోధనలు నిర్వహిస్తూ వుంది ఇంకా ఒక రేడియో ఫిజిక్సు లేబొరేటరీ, జీవ రసాయనిక (బయోకెమికల్) లేబొరేటరీ తదితరాలు వున్నాయి జియోబోటనీ, భూ శాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రం భూగర్భశాస్త్రం, సారస్వతం, చరిత్ర, సామాజికశాస్త్రం ఇంకా అనేక ఇతర రంగాలలో పరిశోధనలకు అవసరమైన సమస్తమూ ఈ ఇన్‌స్టిట్యూట్‌లో వున్నాయి

ఈ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేస్తున్న మూడు వందలమందికిపైగా సైంటిస్టుల సగటు వయస్సు 30 సంవత్సరాలు సైంటిస్టులు తరుణ వయస్కులంటే అర్థం వారి విద్యార్హతలు తక్కువనిగాదు వారిలో ఐదుగురు డాక్టర్లూ, దాదాపు 50 మంది మాస్టర్ ఆఫ్‌సైన్సు డిగ్రీ గలవారూ ఉన్నారు.

ఈ రిపబ్లిక్ సాంస్కృతికాభివృద్ధిని గురించి సైతం పేర్కొనాలి సోవియట్ హయాంలో ప్రారంభించిన బుర్యాత్ ఓపెరా బాలెట్ థియేటరు సోవియట్ యూనియన్‌లో అత్యంత ప్రజాదరణను చూరగొన్నది అది తరచు ఇతర యూనియన్ రిపబ్లిక్‌లతోపాటు మాస్కోకు సైతం యాత్ర చేస్తుంది బుర్యాత్ డ్రామా థియేటర్ సైతం ఆసక్తి దాయకమైన ప్రదర్శనలను యిస్తుంది బుర్యాత్ పాటల నృత్యాల రాష్ట్ర సంకలనం, స్థానిక ఫిల్ హార్మోనిక్ సొసైటీ సైతం చాలా మంచి అభిప్రాయాన్ని కలుగజేస్తాయి ఉలాన్ - ఉదేలో కోరియోగ్రాఫిక్ పాఠశాలలూ

సంగీత పాఠశాలలూ సైతం వున్నాయి రచయితల యూనియన్ స్థానిక విభాగంలో 40 మంది సభ్యులున్నారు ఈ రిపబ్లిక్‌లో బుర్యాత్ భాషలో అనేక పత్రికలు ప్రచురించ బడుతున్నాయి బుర్యాత్ భాషలో రేడియో, టెలివిజన్ కార్యక్రమాలు సైతం నిర్వహించ బడుతున్నాయి

# సమష్టి కుటుంబం

ఇక ఒకేఒక ఆఖరి పర్యటనవుంది బుర్యాతియాలోని అసంఖ్యాక ఖొల్కోజ్ల (సమష్టి వ్యవసాయక్షేత్రాలు) లో ఒకదానిని సందర్శించి, అక్కడి రైతులు ఎలా జీవిస్తున్నారో చూడాలని భావించాను

బుర్యాతియాలోని ఉలాన్ – ఉదీ జిల్లాలో 5 వేల కిలోమీటర్లకు పైగా విస్తీర్ణంగల "మాస్కో", "కమ్యూనిజం" సమష్టి వ్యవసాయక్షేత్రం ప్రత్యేకించి వుంది మాస్కోనుండి, సైబీరియా కేంద్రమైన ఇర్కుట్స్కు వెళ్ళడానికి జెట్ విమానానికి ఎనిమిది గంటలు పడుతుంది ఇక్కడనుండి ఎవరైనా చిన్న రెండింజన్ల విమానం ఎక్కితే అది బైకాల్ సరస్సుపై ఒకగంట ప్రయాణించి కోణాకారంగల పర్వత పంక్తులలో అన్ని వైపులా చుట్టబడివున్న బుర్యాత్ అటానమస్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్ రాజధాని ఉలాన్ – ఉదీకి చేర్చుతుంది

మంగోలియా సరిహద్దులకు రెండుగంటలు కారులో ప్రయాణిస్తే, ఎవరైనా ఆ సమష్టి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించగలుగుతారు

ఈ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లాలని మేము పథకంవేసుకోలేదు బాగా అభివృద్ధిచెందిన, అత్యంత ఫలప్రదమైన మరొక సమష్టిక్షేత్రాన్ని సందర్శించాలని నా పర్యటన ఏర్పాటుచేయడంలో తోడ్పడిన కామ్రేడ్సు నన్నుకోరారు అయితే ఆ క్షేత్రానికి సంబంధించిన ఛైర్మన్ ఉదయమే ఇంటికి వెళ్ళిపున్నందున వారు ఆయనను కలుసుకోలేకపోయారు అందువల్ల మేము "కమ్యూనిజం" సమష్టి వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళాము

అది మూడు గ్రామాలను - రెండు ఉజ్బెక్ గ్రామాలను, ఒక రష్యన్ గ్రామాన్ని - ఏకంచేస్తున్నది ఇక్కడ 1929 లోనె సమష్టి వ్యవసాయ క్షేత్రం ప్రారంభమైంది అప్పట్లో 12 కుటుంబాలవారు వ్యవసాయ సహకార సంస్థ "ఉన్‌యన్"ను ప్రారంభించారు 1953 వరకూ ప్రతి గ్రామానికీ తన స్వంత సమష్టి క్షేత్రంవుండేది దాదాపు గ్రామీణులందరూ దానికి సంబంధించివుండెవారు 1953లో ఈ మూడు వ్యవసాయ క్షేత్రాలను ఏకంచేసి ఒకపెద్ద వ్యవసాయక్షేత్రంగా రూపొందించారు దానికి "కమ్యూనిజం" అని నామకరణం చేశారు ప్రస్తుతం "కమ్యూనిజం" వ్యవసాయ క్షేత్రంలో 398 కుటుంబాలు అంటే, దాదాపు 14 వందల మంది ప్రజలు సభ్యులుగావున్నారు ప్రభుత్వం వారికి 60 వేల ఎకరాల భూమిని శాశ్వత ప్రాతిపదికపై కిమ్మత్తులేకుండా ఉచితంగా సేకరించి యిచ్చింది దానిలో 25 వేల ఎకరాల భూమి పచ్చికబయళ్ళు, 12 500 ఎకరాలు సాగుకు లాయకైన భూమి, దాదాపు 12,500 ఎకరాలు అటవీ ప్రదేశం, 7,750 ఎకరాలు మైదానం, మిగతా భూమిలో వ్యక్తిగత పూలతోటలు, ఫలవృక్షాల తోపులువున్నాయి

ఇక్కడ వ్యవసాయదార్ల ప్రధానవృత్తి పశుపోషణ. ఐదు పశుపోషణ విభాగాల్లో 17 వందల పశువులు, 30 మందలుగా 12 వేల గొర్రెలు వున్నాయి 5 వేల కోళ్ళుగల కోళ్ళ పెంపకంకేంద్రం సైతం అక్కడ వుంది

"కమ్యూనిజం" కోల్హోజ్, గోధుమ మొక్కజొన్న, బార్లీ, ఓట్లు, బటాణీలు పైర్లు పెంచుతుంది కూరగాయల్లో-బంగాళాదుంపలు, దోసకాయలు క్యాబేజీ ముల్లంగి పండిస్తుంది 1965లో ఈ వ్యవసాయక్షేత్రానికి దాని ఉత్పత్తుల అమ్మకం మూలంగా ఆరులక్షల 20 వేల రూబుళ్ళ లాభం వచ్చింది దీనిలో 70 శాతం డబ్బు పాలు, మాంసం, ఉన్ని అమ్మకం ద్వారా వచ్చింది

ప్రస్తుతం యీ కోల్హోజ్‌కు 15 ట్రక్కులు, ఒక పాల వాగెన్, రెండు కార్లు వివిధ తరహాలకు చెందిన 38 ట్రాక్టర్లు, 7 స్వయంచలిత నూర్పిడి యంత్రాలు, ఆరు ట్రాక్టర్లు నడిపే నూర్పిడి యంత్రాలు, విత్తనాలు విత్తే యంత్రాలు, కోత యంత్రాలు, స్వయంచలిత నీటితోడకం తొట్టెలు మున్నగునవి వున్నాయి. ఈ యంత్రాలన్నింటినీ సరి అయిన స్థితిలో వుంచడానికి లేతులు, మిల్లింగ్ యంత్రాలు గల ఒక మరమ్మతుల కర్మాగారం వుంది

ఈ వ్యవసాయక్షేత్ర యాజమాన్యబోర్డు ఛైర్మన్ నాయకత్వాన పనులన్నిం టినీ ఆదేశిస్తుంది ఛైర్మన్‌ను, తొమ్మిదిమంది సభ్యులుగల ఈ బోర్డునూ సర్వసభ్య సమావేశం ఎన్నుకుంటుంది వీరి పదవీ కాల పరిమితి రెండు సంవత్సరాలు ప్రధాన సమస్యలన్నింటినీ సర్వసభ్య సమావేశం పరిశీలిస్తుంది ప్రస్తుతం ఈ సమష్టి వ్యవసాయక్షేత్రం బోర్డులో ఒక పశుపోషకుడు, ఒక సెక్షన్ లీడరు ఒక అర్థశాస్త్రవేత్త, పాల సరఫరా కేంద్ర మేనేజరు ఒకరు ఒక యంత్ర చోదకుడూ, నలుగురు సమష్టిక్షేత్ర వ్యవసాయ కార్యకర్తలూ సభ్యులుగా వున్నారు.

ఈ మేనేజ్‌మెంటు బోర్డుకు అనుబంధంగా లెక్కలు తయారుచేసే కార్యా లయం ఒకటి వుంది ఆ కార్యాలయం రైతుల వేతనాలను లెక్కగట్టి వారికి చెల్లిస్తుంది

"కమ్యూనిజం" కోల్ఖోజ్ లాంటి భారీ వ్యవసాయ క్షేత్రానికి నిపుణులు తప్పనిసరిగా వుండాలి ఈ క్షేత్రం సిబ్బందిలో ఉన్నత విద్య కలిగిన ముగ్గురు పశు పోషకులు ఇద్దరు పశు వైద్యులు ఇద్దరు వ్యవసాయ నిపుణులు, ప్రత్యేక మైన సెకండరీ విద్యగలిగిన అనేక మంది మెకానిక్కులు, సాంకేతికులువున్నారు

సమష్టి క్షేత్రంలోని ప్రతి రైతూ మాసానికి 70 నుండి 80 రూబుళ్ళ వేతనం పొందుతాడు గొల్లభామలు, గొర్రెల కాపర్లు వందనుండి నూటఇరవై రూబుళ్ళ వరకూ పొందుతారు ప్రతి కుటుంబం నుండీ ఇద్దరూ లేదా ముగ్గురు మనుషులు వ్యవసాయ క్షేత్రంలో పని చేస్తుండడంవల్ల ప్రతి కుటుంబంయొక్క ఆదాయం 2 వందలనుండి 250 రూబుళ్ళ వరకూ వుంటుంది

దీనితోపాటు వ్యవసాయ క్షేత్రరైతులకు వారిగృహాలకు అనుబంధంగా పొలం (దాదాపు 1½ ఎకరం) వుంటుంది దానిలో వారు బంగాళాదుంపలు, దోస కాయలు, క్యాబేజి తదితర కూరగాయలు పండిస్తారు సమష్టి వ్యవసాయక్షేత్ర రైతు కుటుంబానికి మూడు పశువులు, ఎనిమిది గొర్రెలు, ఒకపంది, పందిపిల్లలు, కోళ్ళు ఎన్నైనా స్వంతం వుండవచ్చు. ఈ సంఖ్య పరిమితిని వ్యవసాయ క్షేత్రరైతులు తమ సర్వసభ్య సమావేశాల్లో తమంతటతామే నిర్ణయించుకుంటారు అందువల్ల ప్రతిఒక్క సమష్టి క్షేత్రంలో ఈ సంఖ్య భిన్నంగా వుంటుంది

ఈ స్వంత పశువుల పోషణకై మేనేజిమెంటు బోర్డు ఒకటిన్నరనుండి

రెండు ఎకరాల వరకూ మైదానాలను పశుగ్రాసం పెంచుకొనడానికి కేటాయిస్తుంది వేసవిలో వీరి పశువులు సమష్టి వ్యవసాయక్షేత్రం పచ్చికబయళ్ళలో మేస్తాయి దీనితోపాటు వ్యవసాయ క్షేత్రం నిలవచేసిన పశుగ్రాసంలో నూటికి మూడువంతుల పశుగ్రాసం రైతులకు అదనపు చెల్లింపుగా పంచిపెట్టబడుతుంది

నేను కొంతమంది సమష్టి వ్యవసాయదార్లను కలుసుకొన్నాను వారు విశాలమైన కొయ్యగృహాల్లో రెండు మూడు లేదా నాలుగు సకల సదుపాయా లున్నగదులలో నివశిస్తున్నారు అవి అత్యంత పరిశుభ్రంగా రేడియోలు విద్యుచ్ఛక్తి కలిగి వున్నాయి ఛీఫ్‌మెకానిక్‌కూ, వ్యవసాయ నిపుణులకూ పశువైద్యులకూ, ఉపాధ్యాయులకూ లెక్కలు తయారుచేసేవారికీ టెలిఫోన్లువున్నాయి రైతుల ప్రయివేటు ఆస్తుల్లో రెండుకార్లు, 86 మోటారుసైకిళ్ళు, 32 టెలివిజన్ సెట్లు, బట్టలుఉతికే అనేకయంత్రాలు, వాక్యూంక్లీనర్లూ వున్నాయి ప్రతిఇంటి సమీపము లోనూ, పశువుల కొష్టాలూ, ధాన్యం, బంగాళాదుంపలు నిలువచెసుకునే గాదులు వున్నాయి కొంతమంది రైతులకు వేసవి విడిదిగృహాలు సైతం వున్నాయి

గత మూడు సంవత్సరాల్లో ఈ వ్యవసాయక్షేత్రంలో 87 నూతన గృహాలు నిర్మించబడినాయి ఎవరైనా వ్యవసాయదారుడు ఇల్లుకట్టుకోవాలని భావిస్తే అతనికి సమష్టి వ్యవసాయక్షేత్రం నుండి వెయ్యి మొదలు పదిహేనువందల రూబుళ్ళ రుణం లభిస్తుంది దీనిని వాయిదాల పద్ధతిపై మూడు సంవత్సరాల్లో అతడు తిరిగి చెల్లించవలసి వుంటుంది. ఇంతేకాకుండా రైతులు ట్రక్కులనూ, నిర్మాణ పరికరా లనూ ఉచితంగానే ఉపయోగించుకొనవచ్చు. విస్తృతరీతిలో భవన నిర్మాణ కార్య క్రమాన్ని ప్రోత్సహించడానికి ఇదంతా తోడ్పడుతుంది.

నేను "కమ్యూనిజం" సమష్టి వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించిన సమ యంలో స్థానిక సోవియట్లకు ఎన్నికల సన్నాహాలు జరుగుతున్నాయి ఈ ఎన్నికలు సోవియట్ యూనియన్ మొత్తంలో జరుగుతాయి

స్థానిక సోవియట్లు ప్రజాజీవితంలో ప్రధానమైన పాత్ర వహిస్తాయి "కమ్యూనిజం" సమష్టి వ్యవసాయక్షేత్రంలో చేరిన మూడు గ్రామాలకూ కలసి ఒక గ్రామ సోవియట్ వుంది 25 మంది గ్రామీణులు దీనికి ఎన్నికయ్యారు వీరి పదవీ

పరిమితి రెండు సంవత్సరాలు కేవలం ఇద్దరు వ్యక్తులు మాత్రమే-ఛైర్మన్, కార్య దర్శి శాశ్వతంగా నియమించ బడతారు

వాణిజ్యం, వైద్యసర్వీసులు, శాంతి భద్రతల సంరక్షణ ఇంకా అనేక ఇతర సమస్యలు స్థానిక సోవియట్ల అధికారం క్రింద వుంటాయి "కమ్యూనిజం" సమష్టి వ్యవసాయ క్షేత్రంలో ఈ సమస్యలు ఈ క్రిందివిధంగా పరిష్కరించబడినాయి

గ్రామంలో ఒకడాక్టరు, ఇద్దరు అసిస్టెంట్లు ఒక నర్సుతో ఒకచిన్న ఆస్పత్రి వుంది. తీవ్రమైన జబ్బుల విషయంలో ఆ రోగిని అంబులెన్సు జిల్లా ఆస్పత్రికి తీసుకొనిపోతుంది గ్రామానికి 7 మైళ్ళదూరంలో, సరస్సుగట్టున అందమైన ప్రదే శంలో శలవు దినాలలో గడిపే విశ్రాంతిగృహంవుంది దీనిలో ఒకే పర్యాయం 30 మంది ఉండడానికి తగిన వసతివుంది ఈ శలవుదినాల్లో గడిపే గృహాన్ని మే నెల ప్రారంభంనుండీ జూలై నెలమధ్యవరకూ తెరచివుంచుతారు ఆ సమయంలో వ్యవసాయక్షేత్రంలో పని ముమ్మరంగా వుండదు శలవుదినాలు గడపడానికి వచ్చే వారికి రోజుకు నాలుగుపూట్ల భోజనం లభిస్తుంది అవసరమనుకుంటే వారు ఖనిజ ద్రవ్యాలుకల నీటిలో స్నానం చేయవచ్చు దీనికి వారికి రోజుకు ఒక్క రూబులు [illegible] ఖర్చు అవుతుంది

[illegible] శాలు, మూడు స్టోర్లు [illegible] విక్రయిస్తాయి వీటితో పాటు అనేకసంచారక దుకాణాలువున్నాయి [illegible] అవసరమైన సామగ్రిని సరాసరి పొలాల్లోనూ, పచ్చిక బయళ్ళలోనూ అందిస్తాయి

25 మంది పూర్తిగా శిక్షణపొందిన ఉపాధ్యాయ సిబ్బందితో 8 సంవత్సరాల విద్యకు సంబంధించిన పాఠశాలవుంది దీనిలో 320 మంది పిల్లలు చదువుకుంటూ వున్నారు

సమష్టి వ్యవసాయక్షేత్రంలో ఒక సాంస్కృతిక భవనంకూడావుంది అది నాకు చాలా బాగానచ్చింది దానిలో ఒక గ్రంథాలయమూ, రిక్రియేషన్ గదులూ, మూడువందల మందికి సరిపడే ఒకహాలూ వున్నాయి ఈ హాలులో సంగీత కచ్చే రీలు సినిమాప్రదర్శనలూ జరుగుతాయి మామూలుగా రెండు ప్రదర్శనలు-పిల్లలకు మధ్యాహ్నంపూట, పెద్దలకు సాయంత్రంపూట వుంటాయి చాలాతరచుగాచిత్రాలను

మార్పిడం జరుగుతుంది. భారతీయ, జపాన్ సినిమాలతోపాటు ప్రాచ్యదేశాల్లో నిర్మించిన సినిమాలు ప్రత్యేకించి ప్రజాదరణ చూరగొన్నాయని స్థానిక ప్రజలు నాకు చెప్పారు ఈ సాంస్కృతిక భవనానికి సంబంధించిన ఉచిత గ్రంథాలయంలో 9 వేలగ్రంథాలున్నాయి అనునిత్యమూ క్రొత్తగ్రంథాలను వీటికి జతచేస్తుంటారు ఔత్సాహిక ప్రదర్శనలలో పాల్గొనడానికీ, నృత్యాలకు హాజరయ్యేందుకు, యువకులు సాంస్కృతిక భవనానికి వచ్చి బాగా కాలం గడుపుతారు బుర్యాత్ కాంప్లెక్స్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్ ఇటీవలనే ఒక శాస్త్రీయయాత్ర జరిపి, సమష్టి వ్యవసాయ క్షేత్రాలలోని రైతుల జీవన పరిస్థితులను సమగ్రంగా పరిశీలించింది దీనిపై వారిచ్చిన ఆసక్తికరమైన కొన్ని నిర్ణయాలను పొందుపరుస్తాను. గత మూడేండ్లలో ఒక్క నేరం కూడా జరగలేదు సమష్టి వ్యవసాయక్షేత్రంలోని ఒక్క వ్యక్తి కూడా జైల్లో పడలేదు చివరకు అక్కడ సైనికులు కూడా లేరు. స్థానిక సోవియట్ ఛైర్మన్ నికోలాయ్ దొంబయేవ్ నాయకత్వాన ప్రజాభద్రత వాలంటీరు దళం శాంతి భద్రతలను కాపాడింది ప్రకృతి ధర్మాల పరిరక్షణకు సమాజంలోని ఇతర ప్రజా సంఘాలు, మహిళా సోవియట్, ఫించనీదార్ల సోవియట్, కామ్రేడ్స్ కోర్టు వున్నాయి

ఈ వ్యవసాయక్షేత్రాని సంబంధించిన కమ్యూనిస్టు, కామ్సొమాల్ [1] సంస్థలు సమష్టిగా రెడియో వార కార్యక్రమాన్ని ప్రసారం చేస్తాయి ఈ కార్యక్రమం స్థానిక స్టూడియో నుండి ప్రసారమౌతుంది ఇది అత్యంత ప్రజాదరణ నొందింది. తొలుత సమష్టి వ్యవసాయ క్షేత్ర మేనేజర్లు గత వారంలో జరిగిన పనిగురించి సమీక్షిస్తారు వచ్చే వారానికి సంబంధించి అత్యంత ముఖ్యమైన కర్తవ్యాలను నివేదిస్తారు పిమ్మట ప్రవీణులు రంగం మీదకు వచ్చి దాని ఎలా నిర్వహించాలో లేదా ఇంకా అంతకంటే మంచి కార్యక్రమాన్ని గురించో సలహా ఇస్తారు నిపుణులైన కార్మికులు తమ సాంకేతిక పరిజ్ఞానంలో పాలు పంచుకుంటారు గత కార్యక్రమంలో దేనినైనా విమర్శిస్తే, ఆ లొపాన్ని చక్కదిద్దుకొనడానికి తీసుకొన వలసిన చర్యల గురించి శ్రోతలకు వివరించాలి సోమరిపోతులు, తమ కర్తవ్యాన్ని నిర్వహించని వారూ విమర్శలకు గురిఅవుతారు

1 యంగ్ కమ్యూనిస్టు లెగ్.

సమష్టి వ్యవసాయక్షేత్ర వార్తల ప్రసారం పిమ్మట, మామూలుగా జంత్ర, వాద్య గాత్ర సమ్మేళన కార్యక్రమం వుంటుంది

"కమ్యూనిజం" సమష్టి వ్యవసాయక్షేత్రంలో నేను రెండు రోజులు గడిపాను. అక్కడ ప్రజానీకం సౌభాగ్యవంతమైన, ఆసక్తిదాయకమైన జీవితాన్ని గడుపుతున్నారని నేను చెప్పగలను

బుర్యాతియా అటానమస్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్‌గా అవతరించి నలభై సంవత్సరాలపైగా కొద్దికాలం మాత్రమే అయింది ఒక జాతి చరిత్రలో ఇది అత్యంత స్వల్పకాలం అయితే ప్రజానీకమే తమ భూమికి నిజమైన యజమానులు అయితే నవజీవన నిర్మాణంలో ఏమిచేయగలరో బుర్యాత్ ప్రజలు తాము సాధించిన విజయాలద్వారా ప్రదర్శించారు

జనాభాలో ఒక భాగం బౌద్ధులుగావున్న సోవియట్ బుర్యాతియా ఇలావుంది సోవియట్ యూనియన్‌లోని బౌద్ధులు మొత్తం సోవియట్ ప్రజానీకంతో కలసి ఏకకుటుంబంగా జీవిస్తారు ఏడాదికేడాదికీ బలోపేతమూ, అత్యంత సుసంపన్నమూ అవుతున్న బుర్యాతియాలో అభివృద్ధికి వారు తాము చేయగలిగినదంతాచేస్తారు దేశ సోషలిస్టు జీవితంలో పాత్రవహిస్తూ బౌద్ధులు ప్రపంచంలో శాంతికోసం, దేశాల మధ్య మైత్రికోసం కొనసాగే పోరాటాలకు క్రియాశీలమైన తోడ్పాటు అందిస్తారు

1976